# అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆయన అన్నారు. గడువులోపు పనులు పూర్తి చేయాలని సూచించారు.

### వారికి రేవంత్ రెడ్డి సాలిడ్ వార్నింగ్

మేడారం జాతరకు సమయం దగ్గర పడుతున్న క్రమంలో పనుల్లో వేగం పెంచాలన్నారు. పనులు వేగంగా చేసినా శాశ్వత ప్రాతిపదికన చెయ్యాలని ఆయన ఆదేశించారు.మేడారం జాతర పనులలో ఎటువంటి తప్పులు చేయొద్దని, తప్పు చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పనుల్లో మతపరమైన ఆచారాలు, సంప్రదాయాలను ఖచ్చితంగా పాటించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

### జాతర పనులపై వారికి కీలక ఆదేశాలు ఇచ్చిన సీఎం

మేడారం జాతర పనులకు సంబంధిత శాఖల ఇంజనీర్లు సహా అధికారులు క్రమం తప్పకుండా క్షేత్రస్థాయిలో సందర్శించి, పనులను నేరుగా పర్యవేక్షించాలని ఆదేశించారు. మేడారం జాతరకు రోడ్డు నెట్వర్క్ అభివృద్ధి, రాతి స్తంభాల ఏర్పాటు, పవిత్ర వేదికల వద్ద భక్తుల రాకపోకలకు మార్గాలు, భక్తుల కోసం వేచి ఉండే ప్రదేశాల పైన సీఎం రేవంత్ రెడ్డి నిర్దిష్ట సూచనలు చేశారు.

### గద్దెల వద్ద పచ్చదనంపై రేవంత్ సూచన

పనుల పురోగతిపైన అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. మేడారం జాతరకు సంబంధించి చేసే పనులలో అనేక ప్రాంతాలలో తీసుకోవలసిన జాగ్రత్తలను ముఖ్యమంత్రి ఈ క్రమంలో వారికి సూచించారు. గద్దెల చుట్టూ వరదనీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గుడి చుట్టూ నాలుగువైపులా షెడ్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. గుడి చుట్టూ పచ్చదనం కనిపించేలా అభివృద్ధి చేయాలని సూచించారు. గద్దెల దగ్గరలో ఉన్న చెట్లను తొలగించవద్దన్నారు.

### సమన్వయంతో అన్ని శాఖలవాళ్ళు పని చెయ్యాలన్న రేవంత్ రెడ్డి

పనులు త్వరగా పూర్తి కావడానికి ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ, ఎండోమెంట్, స్థపతి శివనాగిరెడ్డి సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో కాళ్లల్లో

# కట్టెలు పెట్టే వాళ్ళను ఎన్నుకోవద్దు

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులు మొదలు పెట్టాలని ప్రయత్నిస్తే కోర్టులో కేసులు వేసి ఏడాదిన్నర పనులు జరగకుండా ఆపారని ఏ రైతుకు నష్టం జరగవద్దని ఎకరానికి రూ. 20 లక్షలు ఇచ్చి 96 శాతం రైతులను ఒప్పించి భూసేకరణ చేశామన్నారు. నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు భూసేకరణ పూర్తి చేసి ఇప్పుడు పనులు మొదలు పెట్టుకోబోతున్నామని తెలిపారు. మీ పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రిగా ఉన్నాడు పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరు అందించే బాధ్యత తనదని ప్రకటించారు.ప్రతీ పేదవాడికి విద్య అందించాలని విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చాం ప్రతీ నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం పార్టీల గురించి ఆలోచన చేయలేదు జెండాలు ఎజెండాలు చూడలేదు పాలమూరు అభివృద్ధి లక్ష్యంగా జిల్లాలో 14 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. దేశానికి పాలమూరు జిల్లా ఆదర్శంగా ఉండాలనేదే మా ఆకాంక్ష మీరు చేతికి ఓటు వేసి గెలిపిస్తే అభయహస్తమై మీ జీవితాల్లో వెలుగులు నింపుతోందని సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం, రేషన్ కార్డుల ద్వారా పేదలకు సన్న బియ్యం అందిస్తున్నాం, రైతు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశాం, రెండేళ్లల్లో రైతులకు 1 లక్ష 4 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చేసి చూపించాం ఒకవైపు కెసీఆర్ చేసిన 8 లక్షల కోట్ల అప్పును చెల్లిస్తూ పాలమూరు అభివృద్ధికి మీ బిడ్డగా కృషి చేస్తున్నానన్నారు. రాష్ట్రాన్ని గాడిన పెట్టి అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఈ నెల 8,9 న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం, 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఏకానమీగా తీర్చి దిద్దుతామని తెలిపారు. పంచాయతీ ఎన్నికలు వచ్చాయి, కాళ్లల్లో కట్టెలు పెట్టే వాళ్ళను కాదు అభివృద్ధిని కోరుకునేవారిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు మంచి వాళ్లను సర్పంచులుగా ఎన్నుకోండి, మీ గ్రామాలను అభివృద్ధి చేసుకోండి, మీకు నిధులు ఇచ్చే బాధ్యత నాది నీళ్లు ఇచ్చే బాధ్యత నాది పదేళ్లలో పాలమూరును పసిడి పంటల పాలమూరుగా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.

# ప్రధాని మోదీనే పెద్ద నాటకాలరాయుడు

తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై చర్చ జరపకుండా, ప్రధాని మరోసారి 'నాటకానికి' తెరలేపారని ఆయన ఘాటుగా విమర్శించారు. పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని చేసిన ప్రసంగాన్ని ఉద్దేశించి ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. "గడిచిన 11 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటరీ గౌరవాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను నిరంతరం కాలరాస్తోంది. ఇందుకు సంబంధించిన ఘటనల జాబితా చాలా పెద్దది" అని ఖర్గే ఆరోపించారు. గత వర్షాకాల సమావేశాల్లోనే దాదాపు 12 బిల్లులను హడావుడిగా ఆమోదించారని ఆయన గుర్తుచేశారు. కొన్ని బిల్లులను 15 నిమిషాల కన్నా తక్కువ సమయంలో, మరికొన్నింటిని అసలు చర్చ లేకుండానే పాస్ చేశారని విమర్శించారు. 'రైతు వ్యతిరేక నల్ల చట్టాలు', జీఎస్టీ, భారత పౌర భద్రతా నియమావళి వంటి వివాదాస్పద చట్టాలను పార్లమెంటులో బుల్డోజ్ చేశారని మండిపడ్డారు. మణిపూర్ హింసాకాండపై పార్లమెంటులో చర్చకు పట్టుబట్టినప్పుడు, విపక్షాలు అవిశ్వాస తీర్మానం పెట్టే వరకు ప్రధాని మౌనంగానే ఉన్నారని ఖర్గే దుయ్యబట్టారు. ప్రస్తుతం జరుగుతున్న 'ఎస్ఐఆర్' ప్రక్రియలో పనిభారం కారణంగా బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓ) ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 'ఓట్ల దొంగతనం' వంటి తీవ్రమైన అంశాలపై పార్లమెంటులో చర్చించాలని తాము పట్టుబడుతున్నామన్నారు. ఇకనైనా బీజేపీ దారి మళ్లించే నాటకాలకు స్వస్తి పలికి, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక అసమానతలు, దేశ వనరుల దోపిడీ వంటి ప్రజా సమస్యలపై చర్చించాలని హితవు పలికారు. ఇదే అంశంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కూడా ప్రధాని మోదీని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. "ప్రధాని ఎప్పుడూ పార్లమెంటుకు హాజరుకారు, విపక్షాలతో చర్చించరు. కానీ, ప్రతి సమావేశానికి ముందు పార్లమెంట్ బయట నిలబడి దేశానికి గొప్ప సందేశాలు ఇస్తారు. సభ సజావుగా సాగేందుకు విపక్షాలు సహకరించాలని కోరతారు. ఇదంతా కపటత్వం కాదా?" అని ప్రశ్నించారు. పార్లమెంట్ సజావుగా నడవకపోతే దానికి పూర్తి బాధ్యత ప్రధాని మొండి వైఖరిదేనని స్పష్టం చేశారు. "అందరికంటే అతిపెద్ద నాటకాలరాయుడు ప్రధానే" అంటూ జైరాం రమేశ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

# సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేసాం

ప్రజలు తమ బాధ్యతను మరింత పెంచారని ఆయన పేర్కొన్నారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గంలో జరిగిన 'పేదల సేవలో' ప్రజా వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొందరు సూపర్ సిక్స్‌ను ఎగతాళి చేశారని, అయితే ప్రజల మద్దతుతో దానిని సూపర్ హిట్ చేసి చూపించామని అన్నారు. గత 18 నెలల్లో పెన్షన్ల కోసమే రూ. 50,763 కోట్లు ఖర్చు చేశామని ఆయన వెల్లడించారు. సంక్షేమం కోసం దేశంలో ఎవరూ ఈ స్థాయిలో నిధులు కేటాయించలేదని ఆయన అన్నారు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, గుజరాత్ వంటి రాష్ట్రాలు కూడా ఈ స్థాయిలో సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదని ఆయన తెలిపారు.ప్రతి ఏడాది రూ. 33 వేల కోట్ల చొప్పున ఐదేళ్ల కూటమి ప్రభుత్వం హయాంలో రూ.1.65 లక్షల కోట్ల మేర వ్యయం చేస్తున్నామని చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రతీ నెల 63 లక్షల మందికి పైగా పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో 59 శాతం మంది మహిళలే ఉన్నారని ఆయన పేర్కొన్నారు. పెన్షన్లను ఎన్టీఆర్ ప్రారంభించగా, తమ ప్రభుత్వం వాటిని మరింత పెంచిందని ఆయన అన్నారు. గత పాలకులు పెన్షన్‌ను కేవలం రూ.250 మాత్రమే పెంచారని, కానీ కూటమి ప్రభుత్వం ఒకేసారి రూ. 4 వేల పెన్షన్‌ను ప్రకటించి అమలు చేస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సహాయం తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఆడబిడ్డలు కష్టపడవద్దనే ఉద్దేశంతో ఏడాదికి 3 నెలలు ఉచిత గ్యాస్ సిలిండర్‌లను అందిస్తున్నట్లు చెప్పారు. రైతులు ధాన్యం విక్రయించిన ఐదారు గంటల్లోనే డబ్బులు చెల్లిస్తున్నామని అన్నారు.స్త్రీ శక్తి ద్వారా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే సదుపాయం కల్పించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇప్పటివరకు మహిళలు 25 కోట్ల ప్రయాణాలు చేశారని, దీనికి రూ.855 కోట్లు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని వెల్లడించారు. 16,347 మందికి డీఎస్సీ ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. అన్నదాత సుఖీభవ ద్వారా ప్రతి రైతుకు రూ.20 వేలు ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. పీఎం కిసాన్ కింద రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.14 వేలు జమ చేశామని ఆయన అన్నారు. పంచసూత్రాల ఆధారంగా వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలనేదే ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా కార్యాచరణను చేపట్టామని, ప్రతి రైతును కలిసి అవగాహన కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. త్వరలో చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి రైతులకు నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.

### బాధితురాలికి భరోసా

ఏలూరు జిల్లా, ఉంగుటూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గోపీనాథపట్నం గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న గుడ్ల నాగలక్ష్మికి పెన్షన్ అందించారు. తమ ఇంటికి ముఖ్యమంత్రి వస్తున్నారన్న సమాచారంతో నాగలక్ష్మి కొడుకు, కూతురు నాగపవన్, వాసవి చంద్రబాబుకు ఎదురెళ్లి స్వాగతం పలికారు. నాగపవన్, వాసవి చదువు వివరాలను గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతోన్న నాగలక్ష్మి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి, ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌కు సూచించారు. నాగలక్ష్మి కుటుంబానికి అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.

# రైతుబంధు, రుణమాఫీపై కుట్ర

## - రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ఫైర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తెలంగాణ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రైతు భరోసా, రుణమాఫీ, పంటల కొనుగోలు వంటి అన్ని అంశాల్లోనూ రేవంత్ రెడ్డి సర్కార్ విఫలమైందని, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు మూడు పంటలకు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు దానిని ఒకే పంటకు కుదించేందుకు కుట్ర చేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. సుమారు 70 లక్షల ఎకరాల్లోని దీర్ఘకాలిక పంటలకు నగదు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. సోయా, మక్క పంటలను కొనుగోలు చేసిన 48 గంటల్లో డబ్బులు వేస్తామని చెప్పి, 48 రోజులు గడిచినా రైతుల ఖాతాల్లో జమ చేయలేదని విమర్శించారు. గత యాసంగికి సంబంధించిన రూ.1,150 కోట్ల సన్న వడ్ల బోనస్‌ను కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.సంగారెడ్డి జిల్లాపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టుల నిర్మాణాలను ఈ ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. ఈ ప్రాజెక్టుల పనులు వెంటనే ప్రారంభించకపోతే, త్వరలోనే తాను పాదయాత్ర చేపడతానని హెచ్చరించారు. నారాయణఖేడ్‌లో 8 కొత్త చెరువులకు భూసేకరణ పూర్తయినా పనులు మొదలుపెట్టలేదని, దీనిపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమాధానం చెప్పాలని కోరారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అనంతసాగర్, సిర్గాపూర్‌లలో జరిగిన మల్లన్న జాతర ఉత్సవాల్లో పాల్గొన్న సందర్భంగా హరీశ్‌రావు ఈ వ్యాఖ్యలు చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల సజావుకు సహకరించాలి

### - ఎస్పీ కె.నరసింహ

పెన్‌పహాడ్ : స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా కొనసాగేందుకు అంతా సహకరించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. సోమవారం పెన్‌పహాడ్ మండల పరిధిలోని పెన్‌పహాడ్, గాజుల మల్కాపురం, చిదేళ్ల గ్రామాల్లో ఎన్నికల నామినేషన్ కేంద్రాల వద్ద నామినేషన్ల ప్రక్రియ, పోలీసు బందోబస్తును ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామ ప్రజలు, ఎన్నికల్లో నామినేషన్ వేసిన అభ్యర్థులతో మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించుకోవాలని సూచిస్తూ ఎన్నికల నియమావళి పట్ల అవగాహన కల్పించారు. ఓటు హక్కు కలిగిన ప్రతీ ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.(ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిష్పక్షపాతంగా, శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శాంతిభద్రత విషయంలో ఎలాంటి రాజీలేదని, నిబంధనలు ఉల్లంఘిం చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. బలవంతపు ఏకగ్రీవాలకు తావులేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, తాసీల్దార్ లాలూ నాయక్, సీఐ రాజశేఖర్, ఎస్ఐ కాస్తాల గోపి కృష్ణ , ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో న్యూ ఇయర్ వేడుకలు

## - దరఖాస్తులకు డిసెంబర్ 21 వరకు ఛాన్స్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నూతన సంవత్సరం అంటేనే ఉత్సవాలు, సంబరాలకు వేదిక. డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు కొత్త ఏడాదిలోకి అడుగుపెడుతున్న సందర్భంగా యువత, ప్రజలు నగర రోడ్లపైకి వచ్చి, డీజే సౌండ్స్‌తో సందడి చేస్తూ.. కేకులు కట్ చేస్తూ సంతోషాన్ని పంచుకుంటారు. అయితే.. ఈ వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా.. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ అధికారులు కఠిన నియమాలను అమలు చేయనున్నారు. ఈ సంవత్సరం న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం పోలీసుల ముందస్తు అనుమతి తప్పనిసరి అని సైబరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు.

### - న్యూ ఇయర్ ఈవెంట్లకు తప్పనిసరి అనుమతులు..

న్యూ ఇయర్ 2026 వేడుకలు నిర్వహించాలనుకునే వారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈవెంట్లు నిర్వహించాలనుకునే వారు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకోవడానికి కేటాయించిన వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈవెంట్ల నిర్వాహకులు డిసెంబర్ 21, 2025 లోపు మాత్రమే తమ దరఖాస్తులను ఈ వెబ్ సైట్ ద్వారా సమర్పించాలని పోలీసులు సూచిస్తున్నారు. ఈ గడువు తర్వాత వచ్చే ఎటువంటి దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకోమని సైబరాబాద్ పోలీసులు తేల్చి చెప్పారు.టికెట్లు అమ్మి, వాణిజ్యపరంగా వేడుకలు నిర్వహించే ఈవెంట్‌లకు దరఖాస్తు ఫారంలో 'కమర్షియల్/టికెటెడ్ ఫారం' అనే ఆప్షన్‌ను ఎంచుకోవాలని అధికారులు సూచించారు. వేడుకల సందర్భంగా పాటించాల్సిన ముఖ్యమైన నిబంధనలను, హెచ్చరికలను కూడా పోలీసులు జారీ చేశారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను విస్తృతంగా నిర్వహిస్తామని పోలీసులు హెచ్చరించారు. వేడుకల్లో భాగంగా అతిగా కేకలు వేయడం, రోడ్లపై నానా హంగామా చేయడం లేదా ఇతరులకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈవెంట్ జరిగే ప్రాంతాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు, సీసీ కెమెరాల నిఘా వంటి భద్రతా చర్యలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి.. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, సురక్షితమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని సైబరాబాద్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# హైదరాబాద్ మెట్రోలో

## సెక్యూరిటీ గార్డులుగా 20 మంది ట్రాన్స్‌జెండర్లు

### - శిక్షణ పూర్తి చేసుకుని సోమవారం నుంచి విధుల్లోకి

### - మహిళల భద్రత, సామాజిక సాధికారతకు పెద్దపీట



### - తెలంగాణ ప్రభుత్వ సమ్మిళిత విధానాలకు అనుగుణంగా చర్యలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ మెట్రో రైల్ సామాజిక సమ్మిళితత్వం దిశగా ఒక కీలక నిర్ణయం తీసుకుంది. సమాజంలో సమాన అవకాశాలు కల్పించే లక్ష్యంతో 20 మంది ట్రాన్స్‌జెండర్లను భద్రతా సిబ్బందిగా నియమించింది. ప్రత్యేక శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న వీరంతా సోమవారం నుంచి ఎంపిక చేసిన మెట్రో స్టేషన్లు, రైళ్లలో తమ విధులను ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వ సమ్మిళిత విధానాలు, అణగారిన వర్గాల సాధికారతకు అనుగుణంగా ఈ నియామకాలు చేపట్టినట్లు హైదరాబాద్ మెట్రో యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రతిరోజూ సుమారు 5 లక్షల మంది ప్రయాణించే హైదరాబాద్ మెట్రోలో దాదాపు 30 శాతం మంది మహిళలే ఉంటారు. వారి భద్రత, సౌకర్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఈ నియామకాలతో భద్రతా వ్యవస్థ మరింత పటిష్టం అవుతుందని యాజమాన్యం విశ్వాసం వ్యక్తం చేసింది. కొత్తగా విధుల్లో చేరిన ఈ సిబ్బంది మెట్రో స్టేషన్లలోని సాధారణ ప్రాంతాలతో పాటు, ప్రత్యేకంగా మహిళల కోసం కేటాయించిన కోచ్‌లలో భద్రతను పర్యవేక్షిస్తారు. ప్రయాణికులకు సమాచారం అందించడం, దిశానిర్దేశం చేయడం, బ్యాగేజ్ స్కానర్ల వద్ద పర్యవేక్షణ వంటి బాధ్యతలను నిర్వర్తిస్తారు. ఈ చొరవ ద్వారా అణగారిన వర్గాలకు ఉపాధి కల్పించడంతో పాటు, ప్రయాణికులకు సురక్షితమైన వాతావరణాన్ని అందించడమే ముఖ్య ఉద్దేశమని హైదరాబాద్ మెట్రో స్పష్టం చేసింది. ఈ నిర్ణయం సామాజిక సాధికారతకు ఒక బలమైన సంకేతమని, మెట్రో వ్యవస్థపై మహిళల భద్రత, ప్రజల విశ్వాసాన్ని పెంచే దిశగా వేసిన కీలక అడుగు అని పేర్కొంది.

# తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు హాజరుకండి

## - పారిశ్రామికవేత్తలకు మంత్రి అజారుద్దీన్ పిలుపు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్‌లో నిర్వహించిన 'బీటీ గోల్ఫ్ హైదరాబాద్ 2025%-%26' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, పారిశ్రామికవేత్తలకు కీలక ఆహ్వానం పలికారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దార్శనికతలో భాగంగా, డిసెంబర్ 8, 9 తేదీల్లో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు పరిశ్రమల అధినేతలు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా అజారుద్దీన్ మాట్లాడుతూ బీటీ గోల్ఫ్ ఈవెంట్ ప్రతిభ, స్నేహభావం, వ్యాపార సంబంధాలను పెంపొందించడానికి ఒక అద్భుతమైన వేదిక అని ప్రశంసించారు. టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన వారందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, అందులో భాగంగానే గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నామని అజారుద్దీన్ వివరించారు. ఈ సదస్సు రాష్ట్ర అభివృద్ధిలో ఒక ముఖ్యమైన ముందడుగు అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# భూములపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం 'హిల్ట్' పాలసీ

## - గవర్నర్‌కు బీజేపీ ఫిర్యాదు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ (హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్-హెచ్ఐఎల్‌టీ) పాలసీపై తెలంగాణ బీజేపీ గవర్నర్‌కు ఫిర్యాదు చేసింది. హిల్ట్ పాలసీ పేరుతో వేల కోట్ల రూపాయల భూకుంభకోణం జరుగుతోందని ఆరోపించింది. ఈ మేరకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు నేతృత్వంలో పార్టీ ప్రతినిధుల బృందం గవర్నర్‌ను కలిసింది. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని భూములను బహుళ వినియోగ జోన్లుగా మార్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం హిల్ట్ పాలసీని అమలులోకి తెచ్చింది. హిల్ట్ పాలసీ పేరుతో భూఅక్రమాలకు పాల్పడే ప్రయత్నం చేస్తున్నారని, దీనిని అడ్డుకోవాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. గవర్నర్‌ను కలిసిన వారిలో రామచందర్ రావుతో పాటు బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.గవర్నర్‌ను కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ, హిల్ట్ పాలసీ ద్వారా అక్రమాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెరలేపుతోందని ఆరోపించారు. 9 వేల ఎకరాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు ప్రయత్నిస్తోందని అన్నారు. భూముల ధరలు ఎంత ఉన్నాయి, ఇప్పుడు ఎంత పలుకుతున్నాయి, గతంలో ఎంత ఉన్నాయో పరిశీలిస్తే అక్రమాలు చేస్తున్నట్లు అర్థమవుతోందని అన్నారు. ఇప్పటికే కోకాపేటలో భూములు ఎన్ని కోట్లు పలికాయో చూశామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఈ నెల 7న ఇందిరాపార్కు వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీల విలీనం ద్వారా జీహెచ్ఎంసీని విస్తరించాలనుకుంటోందని, ఇందులోనూ ఎన్నో కుట్రలు దాగి ఉన్నాయని బీజేపీ నేతలు ఆరోపించారు.

## స్వచ్ఛతకు- హరితతకు జిల్లా స్థాయి గుర్తింపు పొందిన వివేకానంద పాఠశాల

**- వివేకానంద హై స్కూల్ కరస్పాండెంట్ : గడీల ప్రసాద్**




వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణానికి గర్వకారణంగా, వివేకానంద హై స్కూల్ మరో గొప్ప విజయాన్ని సాధించింది. స్వచ్ఛ ఏవం హరిత్ విద్యాలయ రేటింగ్ (2025 - 2026) లో వివేకానంద హై స్కూల్ జిల్లా స్థాయి గుర్తింపును పొందింది.మొత్తం 93.82 శాతం స్కోర్తో 5-స్టార్(నక్షత్రాల) రేటింగ్ సాధించడం పాఠశాల యాజమాన్యం, సిబ్బంది కృషికి ప్రతిఫలంగా నిలిచింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గడీల ప్రసాద్ మాట్లాడుతూ నీటి సంరక్షణ,శుభ్రత నిర్వహణ,పరిశుభ్రమైన పరిసరాలు, ఆరోగ్యకర జీవన విధానాలు,మిషన్ లైఫ్ కార్యక్రమాల అమలుతో పాటు పర్యావరణ పరిరక్షణలో పాఠశాల నిరంతర కృషి చేసిన ఫలితంగానే ఈ గౌరవం దక్కిందన్నారు.ఈ విజయానికి బాటలు వేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల అభివృద్ధికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.శుభ్రమైన-హరిత భావి తరాల నిర్మాణంలో అందరం కలిసి ముందుకు సాగుదామని కరస్పాండెంట్ ప్రసాద్ పిలుపునిచ్చారు.

## బీఆర్ఎస్తోనే ప్రజా సంక్షేమం

**- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

రామన్నపేట : బీఆర్ఎస్తోనే ప్రజా సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం రామన్నపేట మండలంలోని సర్నేనిగూడెం గ్రామానికి చెందిన నీల వెంకటేశ్తో పాటు పలువురు బీఆర్ఎస్లో చేరారు. వీరందరికి చిరుమర్తి లింగయ్య గులాబీ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నీల వెంకటేశ్ను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేయాలన్నారు.ఓటు అభ్యర్థించేందుకు వచ్చే కాంగ్రెస్ నాయకులను హామీల అమలుపై నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ధరణి భాస్కర్, ఉపాధ్యక్షుడు రూపాని వెంకటేశ్, కార్యదర్శి గంగాదేవి జంగయ్య, మాజీ సర్పంచ్ రూపాని గంగయ్య, కాసర్ల సత్యవర్ధన్రెడ్డి, నస్నూరి నర్సిరెడ్డి, కంచర్ల మల్లయ్య, రూపాని శంకరయ్య, నీల దమోదర్, వర్ర శ్రీను, మధుసుధన్ రెడ్డి, వరికుప్పల నర్సింహ్మా, కళ్యాణ్ రెడ్డి, రూపాని రాజు, రమేశ్ పాల్గొన్నారు.

## యాసంగి వడ్లకు ప్రభుత్వం బోనస్ చెల్లించాలి

**- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్రెడ్డి**

నర్సంపేట(ఖానాపురం): యాసంగి వడ్లకు ప్రభుత్వం వెంటనే బోనస్ చెల్లించాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు వరంగల్ డిక్లరేషన్ పేరుతో రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేదన్నారు. రైతు పండించిన అన్ని రకాల పంటలకు బోనస్ చెల్లిస్తామని మ్యానిఫెస్టోలో చెప్పి కేవలం సన్న వడ్లకు మాత్రమే ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిందని తెలిపారు. యాసంగిలో రైతులు పండించిన సన్న వడ్లకు నేటికీ బోనస్ చెల్లించకపోవడం దారుణమన్నారు.రైతులకు బోనస్ పైసలు చెల్లించిన తర్వాతనే నర్సంపేటలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అడుగు పెట్టాలని డిమాండ్ చేశారు. గత నెలలో మొంథా తుఫాన్ ప్రభావంతో చేతికొచ్చిన పంటలు దెబ్బతిని రైతులు పెట్టిన పెట్టుబడి కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం తూతూమంత్రంగా కొన్ని పంటల కొంత విస్తీర్ణాన్ని మాత్రమే చూపించి చేతులు దులుపుకుందని విమర్శించారు. పత్తి పంట పూర్తిగా దెబ్బతిని దిగుబడి తగ్గిందని, ప్రభుత్వం మాత్రం పత్తికి నష్టపరిహారం ఇవ్వమని చెబుతుందని అన్నారు. తుఫాన్తో నష్టపోయిన రైతులకు అన్ని రకాల పంటలకు తక్షణమే నష్టపరిహారం అందించాలన్నారు.కేసీఆర్ హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ మహిళా సంఘాలకు, పీఏసీఎస్ సెంటర్లకు, ఎఫ్పీవోలకు కేటాయించామని, ప్రస్తుతం నిబంధనలకు విరుద్ధంగా కమీషన్ల కోసం ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కేటాయించారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని కలెక్టర్, సంబంధిత ఉన్నతాధికారులకు రైతులు విన్నవించినప్పటికీ ప్రభుత్వం, అధికారుల్లో ఎలాంటి చలనం లేదని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ రైతులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని, తక్షణమే బోనస్, పంట నష్టపరిహారం చెల్లించాలని, కొనుగోలు కేంద్రాలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని పెద్ది డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్రావు, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ మీనాయక్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్గౌడ్, మాజీ సర్పంచ్లు కాస ప్రవీణ్, వల్లెపు సోమయ్య, భూక్యా పద్మ, వెంకన్న, మాజీ జడ్పీటీసీ బాలునాయక్, ముఖ్య నాయకులు గుగులోత్ లక్ష్మణ్నాయక్, కోరె సుధాకర్, తక్కళ్లపల్లి బాబురావు, జాటోత్ బాలు, శ్రీనివాస్, అశోక్, రవి, రాము తదితరులున్నారు.

## ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి

**- ఎస్పీ శరత్ చంద్ర పవార్**



నీలగిరి : గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలైన పెద్దవూర, హాలియా, పులిమామిడి గ్రామాల్లో సోమవారం ప్రజలకు ఎన్నికల నిబంధనలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. ఎలాంటి విభేదాలకు పోకుండా అంతా కలిసిమెలిసి ఉండాలన్నారు. ఎన్నికలు వచ్చిపోతుంటాయి, గ్రామంలో ఉండాల్సింది ప్రజలు, కావునా అందరూ కలిసి ఉండాలన్నారు. గత ఎన్నికల్లో గొడవలు సృష్టించిన వారిని ఇప్పటికే బైండోవర్ చేయడం జరిగిందని, వారిపై ప్రత్యేక నిఘా ఏర్పటు చేసినట్లు చెప్పారు. మళ్లీ గొడవలకు కారకులైతే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో నగదు, మద్యం, ఉచిత పంపిణీలు లాంటి వాటిపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడుతూ పట్టుబడితే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు, హాలియా సీఐ సతీశ్ రెడ్డి, హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్, పెద్దవూర ఎస్ఐ ప్రసాద్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాసిపేటలో 32 మంది సర్పంచ్, 70 మంది వార్డు స్థానాలకు నామినేషన్లు



కాసిపేట, డిసెంబర్ 1 : కాసిపేట మండలంలో రెండో రోజు సోమవారం 22 గ్రామ పంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ల పర్వం కొనసాగింది. రెండో రోజు మొత్తం ఏడు నామినేషన్ కేంద్రాల్లో 22 సర్పంచ్ స్థానాలకు 32 నామినేషన్లు పడ్డాయి. 190 వార్డు స్థానాలకు 70 నామినేషన్లు పడ్డాయి.బుగ్గగూడెం (కే)లో సర్పంచ్ 1, వార్డులకు 2, చిన్న ధర్మారంలో సర్పంచ్ 1, దేవాపూర్ లో సర్పంచ్ కు 5, వార్డులకు 12, కాసిపేటలో సర్పంచ్ కు 1, వార్డులకు 3, కోమటిచేనులో సర్పంచ్ 4, వార్డులకు 2, కొండాపూర్ లో సర్పంచ్ 2, వార్డులకు 1, లంబాడితండా(డీ)లో సర్పంచ్ కు 2, వార్డులకు 10, లంబాడితండా (కే)లో సర్పంచ్ 1, వార్డులకు 1, మద్దిమాడలో సర్పంచ్ కు 3, వార్డులకు 7, ముత్యంపల్లిలో సర్పంచ్ 1, వార్డులకు 2, పల్లంగూడలో సర్పంచ్ 3, వార్డులకు 8, పెద్దనపల్లిలో సర్పంచ్ 2, వార్డులకు 6, రొట్టెపల్లిలో సర్పంచ్ 2, వార్డులకు 6, సోమగూడెం (కే)లో సర్పంచ్ 1, వార్డులకు 1, తాటిగూడలో సర్పంచ్కు2, వార్డులకు 9, వెంకటాపూర్ లో సర్పంచ్ 1 చొప్పున నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ కేంద్రాల వద్ద ఎటువంటి సంఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఆయా గ్రామ పంచాయతీల్లో నామినేషన్ కేంద్రాల్లో ఆర్వోలు, ఏఆర్వోలు, ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఎంపీవో శేఖ్ సష్టర్ అలీ, సీనియర్ అసిస్టెంట్ ఆకుల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శామీర్పేట పోలీస్ స్టేషన్.. తెలంగాణలో నంబర్వన్




దేశవ్యాప్తంగా మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ ఎంపిక చేసిన ఉత్తమ పోలీస్ స్టేషన్లలో శామీర్పేట పోలీస్ స్టేషన్ ఏడో స్థానాన్ని, తెలంగాణలో మొదటి స్థానాన్ని సాధించింది. పోలీస్ స్టేషన్ పనితీరు, రికార్డుల నిర్వహణ, బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, ఫిర్యాదులకు సమయానుకూల పరిష్కారం చూపించడం వంటి అంశాలను MHA పరిగణనలోకి తీసుకుంది. అలాగే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, గార్డెనింగ్, ఉత్తమ CCTNS పని, సిబ్బంది నైపుణ్యం వంటి అంశాలు కూడా పరిశీలనలో ఉన్నాయి. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా 10 ఉత్తమ పోలీస్ స్టేషన్లను ఎంపిక చేసే ఈ ప్రక్రియలో, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్కు చెందిన శామీర్పేట పోలీస్ స్టేషన్ రాష్ట్రంలో అగ్రస్థానాన్ని, దేశంలో ప్రతిష్టాత్మకమైన ఏడో ర్యాంకును సాధించడం విశేషం. ఈ సందర్భంగా మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, ఏడీసీపీ మేడ్చల్ పురుషోత్తం, ఏసీపీ మేడ్చల్ బాలగంగిరెడ్డి, శామీర్పేట ఇన్స్పెక్టర్ శ్రీనాథ్తో పాటు సిబ్బందిని అభినందించారు.

## తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామ రక్ష

**- మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**



నల్లగొండ : తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామ రక్ష అని ఆ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. చింతపల్లి మండలం అనాజిపురం గ్రామానికి చెందిన బీఎస్పీ మండలాధ్యక్షుడు ముదిగొండ మొగిలయ్య, పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దేవరకొండ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారందరికీ గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. ప్రతి కార్యకర్త క్రమశిక్షణ, అంకితభావంతో పని చేయాలని, బీఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా సమన్వయంతో ముందుకెళ్లాలని కోరారు.బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి గురించి, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి గ్రామాల్లో చైతన్యం కల్పించాలన్నారు. అనంతరం అనాజీపురం గ్రామ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ముదిగొండ అనిత మొగిలయ్య ప్రకటించారు. పార్టీలో చేరిన వారిలో అనిత, నాగరాజు, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, అశోక్, సుదీర్, శ్రీకాంత్, విష్ణువర్ధన్, రవి, నర్సింహ, కృష్ణయ్య, లక్ష్మయ్య, ధర్మారెడ్డి, సాయిరెడ్డి, మధు, జంగయ్య, మహేశ్, రమేశ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రమావత్ రమేశ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దూదిమెట్ల సత్తయ్య బీఆర్ఎస్లో చేరిక

నల్లగొండ, : నార్కట్పల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ జడ్పీటీసీ, మాజీ సర్పంచ్ దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. సోమవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు చిరుమర్తి లింగయ్య గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నార్కట్పల్లి మేజర్ గ్రామ పంచాయతీ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా దూదిమెట్ల సత్తయ్య అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటిస్తూ అభినందనలు తెలియజేశారు. నార్కట్పల్లి మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ నాయకులు సమిష్టిగా పనిచేసి సర్పంచ్తో పాటు వార్డు సభ్యులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## ముందస్తుగా అనుమతి తప్పనిసరి.. ఎలక్షన్ కోడ్ను ఎవరూ ఉల్లంఘించొద్దు

**- రాయపోల్ ఎస్ఐ మానస**



రాయపోల్ : ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని రాయపోల్ ఎస్ఐ మానస హెచ్చరించారు. సోమవారం ఎస్ఐ మానస సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని మంతూర్ , అనాజీపూర్ తదితర గ్రామాలు పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మానస మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులకు, ప్రజలకు తెలియజేయునది ఏమనగా రాష్ట్రంలో ప్రస్తుతం ఎన్నికల నియమావళి ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున ఎవరు కూడా పర్మిషన్ లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించడం చట్టరీత్యా నేరం. ఒకవేళ నిర్వహించాలి అనుకుంటే ముందస్తుగా పర్మిషన్ తీసుకొని నిర్వహించుకోవాలి.

లేని యెడల వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.ఎలక్షన్ కోడ్ను ఎవరూ కూడా ఉల్లంఘించకూడదు. గ్రామాలలో ఎవరూ కూడా ఇల్లీగల్గా మద్యం అమ్మకాలు జరపకూడదు. ఎవరైనా ఇల్లీగల్గా మద్యం అమ్మితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామంలో మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కొన్ని గ్రామాల్లో జనావాసాలు ఉండే ప్రాంతంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని.

వారు ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని లేని పక్షంలో కేసులు తప్పవు అని హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంచరిచే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు.

## నేవీ అధికారి భార్యను రైలు నుంచి తోసి చంపిన టీటీఈ.. కేసు నమోదు



లక్నో: కదులుతున్న రైలు నుంచి తన భార్యను ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్ (టీటీఈ) తోసినట్లు నేవీ అధికారి ఆరోపించారు. రైలు నుంచి కిందపడిన ఆమె మరణించినట్లు ఫిర్యాదు చేశారు. (TTE Push Navy Officer µs Wife To Death) అయితే టికెట్ విషయంపై గొడవ వల్ల నేవీ అధికారి భార్యనే రైలు నుంచి దూకినట్లు టీటీఈ ఆరోపించాడు. రైల్వే పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నవంబర్ 25న నేవీ అధికారి అజయ్ సింగ్ భార్య ఆర్తీ యాదవ్ ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్ రైల్వే స్టేషన్కు చేరుకున్నది. ఉదయం 7.30 గంటలకు పాట్నా-ఆనంద్ విహార్ ప్రత్యేక రైలులోని స్లీపర్ కోచ్లోకి ఎక్కింది. కాగా, మంగళవారం ఉదయం 9:30 గంటల సమయంలో టీటీఈ సంతోష్ కుమార్ ఆ కోచ్లోకి వచ్చాడు. టికెట్ చూపించమని నేవీ అధికారి భార్య ఆర్తీని అడిగాడు. మరో రైలుకు సంబంధించిన ఏసీ రిజర్వేషన్ టికెట్ ఆమె వద్ద ఉన్నది. దీంతో జనరల్ బోగిలోకి మారాలని చెప్పాడు. ఈ విషయంపై వారిద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో ఎటావా జిల్లాలోని భర్తన స్టేషన్ సమీపంలో కదులుతున్న రైలు నుంచి తన భార్యను టీటీఈ తోసి చంపినట్లు నేవీ అధికారి అజయ్ సింగ్ ఆరోపించారు. ఈ మేరకు రైల్వే పోలసులకు ఫిర్యాదు చేశారు.మరోవైపు నేవీ అధికారి భార్యను జనరల్ కోచ్లోకి మారమని మాత్రమే తాను చెప్పానని టీటీఈ సంతోష్ కుమార్ తెలిపాడు. అయితే ఆధార్ కార్డు తనపై విసిరిన ఆమె తన బ్యాగ్ను తీసుకొని రైలు నుంచి దూకిందని ఆరోపించాడు. టీటీఈ సంతోష్ కుమార్ వాదనను మరో ఐదుగురు ప్రయాణికులు సమర్థించారు. ఈ మేరకు లిఖితపూర్వకంగా రైల్వేకు సమాచారం ఇచ్చారు. అయితే ఇందులో ఏదో కుట్ర ఉన్నదని నేవీ అధికారి అజయ్ సింగ్ అనుమానం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో టీటీఈ సంతోష్ కుమార్పై ఎటావా రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అంతర్జాతీయ చిత్రలేఖనం పోటీలకు టేక్మాల్ మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక




టేక్మాల్ : జాతీయ స్థాయి చిత్ర లేఖనం పోటీల్లో టేక్మాల్ మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబర్చి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సుంకరి సాయిలు తెలిపారు. అక్టోబర్ నెలలో ముంబైకి చెందిన రంగోత్సవ్ వారు నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీలో 55 మంది టేక్మాల్ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబర్చి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ పోటీల్లో కె. శిరీష ద్వితీయ బహుమతి, అనన్య ఫైవ్ స్టార్ బ్రిలియంట్ బహుమతిని అందుకున్నట్లు తెలిపారు.

వీరితోపాటు 27 మంది బంగారు పతకాలు, 15 కాస్య పతకాలు, 10 రజిత పతకాలను సాధించినట్లు చెప్పారు. గ్రీటింగ్ కార్డు మేకింగ్, టాటూ మేకింగ్, హ్యాండ్ రైటింగ్, కార్టూన్ మేకింగ్, స్కెచింగ్ వంటి పలు అంశాల్లో నిర్వహించిన పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబర్చినట్లు తెలిపారు. ఈ మేరకు ప్రిన్సిపాల్ సాయిలు, కో ఆర్డినేటర్ జలీల్, ఉపాధ్యాయులు పార్థసారధి అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పతకాలను, ప్రశంసాపత్రాలను అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిద్దాం: సీఐ శ్రీనివాస్ గౌడ్

**ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలి**



ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్) వెంకటాపూర్ గ్రామంలో పంచాయితి ఎన్నికలకు సంబంధించి సమావేశం నిర్వహించి, ఎన్నికలను శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో,అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ సంధర్భంగా సిఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామపంచాయితి ఎన్నికలు పూర్తి స్థాయి పటిష్ట భద్రత ఏర్పాట్లతో ప్రశాంత వాతవరణంలో నిర్వహించుకోవాలన్నారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరించే వారిపట్ల కటినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తూ అక్రమ మద్యం, నగదు, ఉచితల పంపిణీపై నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. ఎన్నికల సందర్భంగా గతంలో ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడిన నెరస్థులతో పాటు, ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడేవారు, రౌడి షీటర్స్ పై, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిఘా ఉంచి,అవసరం అయితే బైండోవర్ చేస్తాం అన్నారు.

### సోషల్ మీడియాపై నిఘా మరింత కఠినతరం

గ్రామపంచాయితి ఎన్నికల సందర్బంగా సోషల్ మీడియా పై నిఘా కటినతరం చేసి విద్వేషాలు రేచ్చగోట్టేల , ప్రజలను తప్పుదోవ పట్టించేలా వచ్చే ప్రకటనలు పోస్ట్ చేసిన, షేర్ చేసిన వ్యక్తితో పాటుగా గ్రూప్ అడ్మిన్ లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎస్సై రాహుల్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ హరిత విద్యాలయాలకు ప్రశంసా పత్రాలు

**అభినందించిన ఇంచార్జి కలెక్టర్ గారిమ అగ్రవాల్**



సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) జిల్లాలోని స్వచ్ఛ హరిత విద్యాలయాలకు ఎంపికైన హెచ్ఎంలు, బాధ్యులకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రశంసా పత్రాలు సోమవారం అందజేశారు. స్వచ్ఛ హరిత విద్యాలయాల కోసం సర్వే నిర్వహించగా, జిల్లాలోని 650 స్కూల్స్ సర్వేలో పాల్గొన్నాయి. ఇందులో నుంచి అత్యధిక స్కోర్ పొందిన 8 పాఠశాలలు ఎంపిక అయ్యాయి.

### కేటగిరి 1 (1 నుంచి 8వ తరగతి వరకు)

ఎంపీపీఎస్ నేరేళ్ల, యూ పీ ఎస్ శ్రీ వాణి పోతుగల్, ఎంపీపీఎస్ మర్రిగడ్డ, ఎంపీపీఎస్ సిరిసిల్ల నెహ్రూ నగర్, కేటగిరి – 2 కింద (9 నుంచి 12వ తరగతి వరకు) జడ్పీ హై స్కూల్ జిల్లెల్ల, జడ్పీ హై స్కూల్ వెల్జిపూర్, కేజీబీవీ ముస్తాబాద్, వివేకానంద హైస్కూల్ వేములవాడ ఎంపికకాగా, ఆయా విద్యా సంస్థల హెచ్ఎంలు, బాధ్యులను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించి, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రశంసా పత్రాలు అందజేసి, వారిని అభినందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, అధికారి సతీష్. తదితరులు పాల్గొన్నారు.

## భారీగా నిధుల ప్రవాహం..

# ఇక పనుల జాతరే.

**ఉప్పల్ డివిజన్‌కు రూ.3.11 కోట్ల నిధుల మంజూరు**

**సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి**




ఉప్పల్ (ప్రశ్న న్యూస్) ఉప్పల్ డివిజన్‌కు మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి. డివిజన్‌లోని పలు కాలనీలలో వివిధ రకాల అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులు వచ్చేశాయి. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా రూ.3.11 కోట్ల నిధులు ఒక ప్రవాహం వలె వచ్చాయి. ఇక డివిజన్‌లో అభివృద్ధి పనుల జాతరే జరుగనుంది. డివిజన్‌కు భారీగా నిధులు మంజూరు కావడానికి ప్రధాన కారణం సీఎం రేవంత్‌రెడ్డి ఉప్పల్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఈ నిధుల మంజూరుకు కావాల్సిన సహకారం అందించారు. కాలనీలలో సమస్యల పరిష్కారానికి కావాల్సిన నిధులను రాబట్టడంలో ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజితా పరమేశ్వర్‌రెడ్డి ప్రయత్నం చాలా గొప్పది. వీరందరి కృషి ఫలితంగానే ఉప్పల్ డివిజన్‌లోని అన్ని కాలనీలలో కావాల్సిన అభివృద్ధి పనులకు మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి.

### అన్ని కాలనీలలో అభివృద్ధి పనులు:రజితాపరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్ డివిజన్‌లోని అన్ని కాలనీలలో అభివృద్ధి పనులను చేపడుతూ సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వివిధ కాలనీలలో అభివృద్ధి పనుల నిధుల మంజూరుకు సంబంధించిన పత్రాలను రజితాపరమేశ్వర్‌రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ పరమేశ్వర్‌రెడ్డితో కలిసి కాలనీవాసులకు అందచేశారు. కావేరీనగర్ కాలనీలో రూ.39.70 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం,సాయిబాబాకాలనీలో రూ.22.37 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం,శేషసాయినగర్‌లో రూ.63.80 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం, భరత్‌నగర్‌లోని శ్రీ రామాకాలనీలో రూ.32.10 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం, శాంతినగర్–సత్యనగర్‌లలో రూ.38.10 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం, విజయపురికాలనీలో రూ.3.77 లక్షలతో డ్రైనేజీ పైపుల మరామ్మతులు, లక్ష్మీనారాయణకాలనీ–దేవేందర్‌కాలనీలలో రూ.3.50 లక్షలతో సీవరేజ్‌నిర్మాణం, లక్ష్మీనారాయణకాలనీలో రూ.41 లక్షలతో డ్రైనేజీ పైపులైను నిర్మాణ పనులు, మరెన్నో నిధులతో ఉప్పల్ డివిజన్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# పవన్ కల్యాణ్ పదేపదే చెబుతున్నట్లు జరగాలి

- రాష్ట్రంలో ఎన్డీయే కూటమి 15-20 ఏళ్లు అధికారంలో ఉండాలన్న ముఖ్యమంత్రి
- 2047 నాటికి స్వర్ణాంధ్ర ద్వారా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెడతామని వ్యాఖ్య
- నటనతో కష్టపడుతున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచన



అమరావతి (ప్రశ్న న్యూస్) ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పదేపదే చెబుతున్నట్లుగా రాష్ట్రంలో ఎన్డీయే కూటమి 15–20 ఏళ్లు అధికారంలో ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఏలూరు జిల్లాలో 'పేదల సేవలో' ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం బాబాయిని గొడ్డలితో చంపి వేరే వారిపై నెపం నెట్టే నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. మంచి సంకల్పంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. 2047 స్వర్ణాంధ్ర ద్వారా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. తలసరి ఆదాయం రూ. 3 లక్షల నుంచి రూ. 58 లక్షలకు పెంచడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు చెప్పారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. కొందరు నటనతో కష్టపడుతున్నట్లు కనిపిస్తారని, వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. తెలంగాణలో ప్రభుత్వం 10 ఎకరాల భూమిని వేలం వేస్తే రూ.1,350 కోట్ల రాబడి సమకూరిందని, ఇదంతా గతంలో తెలుగుదేశం హయాంలో జరిగిన అభివృద్ధి వల్లే సాధ్యమైందని వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలో గూగుల్ సంస్థ రూ.1.40 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిందని వెల్లడించారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ సహా మూడు ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు వేసినట్లు చెప్పారు. అమరావతిని కూడా ఉద్యోగాల కల్పనకు కేంద్రంగా మార్చబోతున్నామని అన్నారు. మొదటి దశ పనులు 2028 నాటికి పూర్తవుతాయని తెలిపారు. గత పాలకుల ఐదేళ్ల హయాంలో అభివృద్ధి ఊసే లేదని విమర్శించారు. గత ఐదేళ్ల పాలనకు, కూటమి 18 నెలల పాలనకు వ్యత్యాసం ఉందని అన్నారు. జనవరిలోగా రాష్ట్రంలో గుంతల రోడ్లన్నీ పూడ్చి బాగు చేస్తామని, అవసరమైతే కొత్త రహదారులు నిర్మిస్తామని అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని కాపాడేందుకు సంజీవిని ప్రాజెక్టును తీసుకు వస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. జీవన ప్రమాణాలు పెరగాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. గంజాయిపై గత పాలకులు కఠినంగా వ్యవహరించలేదని ఆరోపించారు. గంజాయి డాన్‌గా మారిన ఒక మహిళ కూడా ఇప్పుడు బయటకు వచ్చారని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంత ప్రమాదకరమో ఈ ఒక్క ఘటన చూస్తే అర్థమవుతుందని అన్నారు. రైతులు డిమాండ్ ఆధారిత పంటలు వేసి ఎక్కువ ప్రయోజనం పొందాలని సూచించారు. సమీకృత వ్యవసాయ విధానాలను అవలంభించాలని అన్నారు. డ్రోన్ సాంకేతికతను వినియోగించి వ్యవసాయ వ్యయాన్ని తగ్గించుకుని, దిగుబడి పెంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఆక్వా కల్చర్ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.850 కోట్లను భరిస్తోందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవాలని రైతులకు సూచించారు. కొబ్బరి, కోకో, కాఫీ వంటి పంటలు ఉన్నాయని, కాబట్టి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. సంక్షేమం, సుపరిపాలన, అభివృద్ధి ఇస్తామని మాట ఇచ్చి దానిని అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చామని వెల్లడించారు. ఇటీవల విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సు ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని, వీటి ద్వారా వేలాది ఉద్యోగాలు వస్తాయని అన్నారు. ఏలూరు వంటి జిల్లాలకు పెద్ద ఎత్తున పరిశ్రమలు రావాలని అన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూయర్ కింద చేయూత అందిస్తామని హామీ ఇచ్చారు. కొల్లేరులో ఉన్న సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని చంద్రబాబునాయుడు అన్నారు. 2027 గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్రానికి ఓ గేమ్ ఛేంజర్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. గోదావరి, కృష్ణా డెల్టాల్లో నీటి ఎద్దడి సమస్య ఉండదని ఆయన అన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు చూడాలని అన్నారు. అనంతపురం జిల్లాకు నీళ్లు ఇవ్వడం వల్ల ఆ ప్రాంత ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకున్నారని చంద్రబాబునాయుడు అన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ సమీక్ష చేసిన అడిషనల్ డీజీ

**కీలక సూచనలు చేసిన రాచకొండ సీపీ, ఫ్యూచర్ సిటీ కమిషనర్**





హైదరాబాద్( ప్రశ్న న్యూస్) రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ కు సంబంధించి భద్రతా ఏర్పాట్లు, భారీ బందోబస్త్ మీద, అధికారులు సమన్వయంతో పని చేయాలని అడిషనల్ డీజీ , మల్టీజోన్ 2, డీఎస్ చౌహాన్ తెలిపారు. ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8, 9వ తేదీలలో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ పై రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు, అడిషనల్ డీజీ డిఎస్ చౌహాన్, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంకతో కలిసి అన్ని విభాగాల ముఖ్య అధిపతిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్లోబల్ సమ్మిట్ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. వివిధ దేశాల నుండి, రాష్ట్రాల నుండి వచ్చే అతిథులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్నీ రకాల సదుపాయాలను కల్పించాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా తమకు కేటాయించిన పనులను ప్రతి ఒక్కరు బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని, ఇంటర్నెట్ సౌకర్యంలో అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. రవాణా సౌకర్యం, త్రాగునీరు, మరుగుదొడ్లు, హెలిప్యాడ్లు, పార్కింగ్ స్థలాల ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరారు. మెడికల్ సిబ్బందితో అవసరమైన వద్ద శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ కు వివిధ ప్రాంతాల నుండి దేశాల నుండి డెలిగేట్స్ వస్తున్న సందర్బంగా విమానాశ్రయం నుండి గ్లోబల్ సమ్మిట్ నిర్వహించే ప్రాంతం వరకు రోడ్లు పరిశుభ్రంగా ఉండాలని, గ్లోబల్ సమ్మిట్ నిర్వహించే ప్రాంతంలో పారిశుద్ధ్యం చేపట్టాలని చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలని, రోడ్లపై ఎక్కడ ఎలాంటి చెత్త లేకుండా చూడాలని సూచించారు. మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అగ్నిపక శాఖ అధికారులు ఎలాంటి సంఘటనలు జరగకుండ చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లుకు తావ్వివకుండా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ తమ విధులని బాధ్యతో నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో డీసీపీ మహేశ్వరం నారాయణ రెడ్డి ఐపీఎస్, ప్రోటోకాల్ సెక్రటరీ నర్సింహా రెడ్డి, అధికారులు ప్రేమ్ రాజ్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ నీటి సరఫరా బోర్డు ఎండి కె.అశోక్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి, ఆర్ అండ్ బి, ఫైర్ సేఫ్టీ, ట్రాన్స్పోర్ట్, ఆర్టీసీ, టిజిఎస్పీడిసిఎల్, టూరిజం, ఆరోగ్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఆర్డర్ ను ధిక్కరిస్తున్న

# కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్

- కుషాయిగూడ వైన్స్ పై కోర్టు ఆర్డర్ చర్యలు తీసుకోవాలని ఇచ్చిన అధికారుల నిర్లక్ష్యం
- కోర్టు ఆర్డర్ పై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోకుంటే వినేది లేదంటున్న కాలనీవాసులు
- నిర్లక్ష్యంతో కాలనీ వాసులకు చుక్కలు చూపించిన కాప్రా సర్కిల్ అధికారులు

కాప్రా (ప్రశ్న న్యూస్) కాప్రా సర్కిల్ అధికారులు హైకోర్టు ఆదేశాలను కూడా ధిక్కరించడం చర్చనీ అంశంగా మారింది. చివరికి కాలనీవాసులు ముక్కుమడిగా కాప్రా సర్కిల్ ముందు నిరసన తెలపడంతో డిప్యూటీ కమిషనర్ జగన్ చర్యలు తీసుకోవడానికి కొనుక్కున్నారు లేదంటే హైకోర్టు ఆదేశాలను కూడా పక్కకు పెట్టే వారిని స్థానికులు మండిపడ్డారు. కాప్రా సర్కిల్ పరిధిలోని కుషాయిగూడలో అక్రమంగా ఏర్పాటు చేసిన దుర్గాభవాన్ని వైన్స్ ఏర్పాటుపై హైకోర్టు ఆర్డర్ను ధిక్కరిస్తున్న డిప్యూటీ కమిషనర్ జగన్ అంటూ స్థానికులు ఆరోపించారు. కాలనీవాసులు చెప్పిన వివరాల ప్రకారం గతంలో కుషాయిగూడలో దుర్గాభవాని వైన్స్ ఏర్పాటుపై కాలనీవాసులు ధర్నా నిర్వహించిన అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదని దానిపై కోర్టుకు వెళ్లిన కాలనీవాసులు. కోర్ట్ ఆర్డర్ వైన్స్ దుకాణం ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలంటూ కోర్ట్ ఆర్డర్ ఇచ్చిన కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్ పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకున్నారంటూ కాలనీవాసులు పెద్ద ఎత్తున ఆరోపిస్తున్నారు. సోమవారం ఉదయం 11 గంటల 30 నిమిషాల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఒక్క షెటర్ మాత్రమే తూతూ మంత్రంగా మూసివేశారని, పూర్తిస్థాయిలో మూసి వేయకుండా డిసి జగన్, ఏసీపి కృష్ణమోహన్ కాలయాపన చేస్తూ చర్యలు అంతంత మాత్రం తీసుకుంటున్నట్లు డ్రామా నిర్వహిస్తూ పూర్తిస్థాయిలో కోర్టు ఆర్డర్ ను అమలు చేయడంలో పూర్తిగా అధికారులు విఫలమయ్యారని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీవాసులు వైన్స్ షాప్ పూర్తిస్థాయిలో మూసివేసే అంతవరకు మున్సిపల్ కార్యాలయం వదిలిపెట్టేది లేదంటూ కాప్రా సర్కిల్ కార్యాలయంలో తిష్ట వేసి కూర్చొని వైన్స్ షాప్ పూర్తిస్థాయిలో మూసివేయాలని కాలనీవాసులు పేర్కొన్నారు. చివరికి ఏమి చేయాలో తోచక వైన్ షాపును పూర్తిస్థాయిలో సీజ్ చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ ఏసీబీ కృష్ణమోహన్ వ్యవహార శైలి చూస్తుంటే ప్రస్తుతం సీజ్ చేయడం శాశ్వతమా.? తాత్కాలికమా.? అన్న సందిగ్ధంలో కాలనీ వాసులు ఉన్నారు.










## రావల్ కోల్ నుండి పూడూర్ వాగు వరకు వీధిలైట్లు ఏర్పాటు చేయాలి



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ జిల్లా రావల్ కోల్ గ్రామం నుండి పూడూరు వాగు వరకు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్ కు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మేడ్చల్ మండల కార్యదర్శి ఎం. నరేష్ మాట్లాడుతూ రావల్ కోల్ గ్రామం నుండి రావల్ కోల్ కామన్ వైపు వెళ్లే దారిలో వీధిలైట్లు లేకపోవడం వలన అనేకమంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాత్రిపూట ఉద్యోగం ముగిసిన తర్వాత నడుచుకుంటూ వచ్చే సమయంలో మహిళా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదురుకుంటున్నారని ముఖ్యంగా సెల్ ఫోన్ల దొంగతనాలు జరుగుతున్నాయని తెలిపారు. అట్లాగే డబ్బులు దొంగతనం చేస్తున్నారని, ఇదంతా చేయడానికి ప్రధాన కారణం అక్కడ లైట్లు లేకపోవడమే కాబట్టి వెంటనే అక్కడ లైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను కోరారు. ఇందుకు మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి వీలైనంత తొందరలో లైట్లను వేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కొమురయ్య, నర్సింగ్ రావ్, పూజ తదితరులు పాల్గొన్నారు.

## నమిలికొండ వైకుంఠధామానికి

# మౌలిక వసతులు కల్పించాలి

- గడ్డి, బురదనీరుతో సరైన దారిలేక అంత్యక్రియలకు ఇబ్బందులు
- ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవ తీసుకోవాలని ప్రజల డిమాండ్



కొడిమ్యాల (ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా, కొడిమ్యాల మండలం,నమిలికొండ గ్రామంలోని స్మశానవాటిక (వైకుంఠధామం)కు వెళ్లే మార్గం గడ్డి,బురదనీటితో నిండి ఉండటంతో మృతుల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో



వైకుంఠధామానికి చేరుకోవడం కూడా కష్టసాధ్యంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిని గమనించిన గ్రామస్తులు,చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవ తీసుకొని వైకుంఠధామానికి సరైన దారి నిర్మించి,మరుగుదొడ్లు ఏర్పాటు చేసి,తాగునీరు, స్నానాల గదుల సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. మృతుల అంత్యక్రియల సమయంలో కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా పరిగణించి వెంటనే చర్యలు తీసుకోవాలని, వైకుంఠధామంలో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని నమిలికొండ గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## ఏపీ ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు నియమితులైన సుబ్బయ్య



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) సత్య వేడు నియోజకవర్గ సోప్ అబ్జర్వర్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య ని నియమించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ. సోమవారం నారాయణవనం మండలంలోని నైనార్ కండ్రిగ పంచాయతీలో సందర్శించి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అవసరమైన ప్రణాళికలు మరియు159వ బూతు మెజారిటీకార్యాచరణ గురించి చర్చించడం అయినది స్థానిక నాయకులు. మండల ప్రెసిడెంట్ గిరి క్లస్టర్ ఇంచార్జ్ షణ్ముగం యూనిట్ ఇంచార్జ్ బాలసుబ్రమణ్యం బూత్ ఇంచార్జ్ కే కోదండడం గ్రామ కమిటీ అధ్యక్షులు ఎస్ మోహన్ రాజు మండల సెక్రెటరీ కె రఘుపతి రెడ్డి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయడంజరిగినది.

## ఆలయాలకు ధూప దీప నైవేద్యం స్కీము కు దరఖాస్తులు



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)చిత్తూరు అర్బన్ జిల్లాలో ఆర్థిక పరిపుష్టిలేని వివిధ ఆలయాలకు ధూప దీప నైవేద్యం స్కీము ద్వారా ఆర్థిక సహాయం అందించుట జరుగుచున్నది ధూప దీప నైవేద్యం స్కీము ద్వారా ప్రతి నెల విడుదల చేయబడుతున్న మొత్తమును దేవదాయశాఖ ప్రధాన కార్యాలయము నుండి నేరుగా సంబంధిత ఆలయ అర్చకుల ఖాతాలలో జమ కాబడుతున్నది.అయితే సంబంధిత ఖాతాలలో క్రమం తప్పకుండ జమ అవుతున్నది,లేనిది చిత్తూరు దేవదాయశాఖ సహాయ కమీషనరు కార్యాలయమునకు సమాచారం తెలియడం లేదు.అందున చిత్తూరు జిల్లాలో ధూప దీప నైవేద్యం స్కీము ద్వారా భ్రుతి పొందుతున్న అర్చకులందరూ తేది: 6.12.2025 న చిత్తూరు పట్టణం పొన్నియమ్మ గుడి వీధిలో గల శ్రీవీరాంజనేయ స్వామి ఆలయం నందు మధ్యాహ్నం గం. 2.00 లకు వారికి సంబందించిన వివరములతో అనగా ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకము తో పాటు వారు గుడిలో ప్రతి రోజు క్రమం తప్పకుండా ధూప దీప నైవేద్యం సమర్పిస్తునట్లు సంబంధిత ఇన్స్పెక్టర్ ఇ.ఓ వి.ఆర్.ఓ చే ధృవీకరించబడిన ద్రృవపత్రముతో సమావేశమునకు తప్పక హాజరుకావలసినదిగా తెలియజేయడమైనది. మరియు ఈ సమావేశమునకు అర్చక సమాఖ్య ప్రతినిధులు కూడా హాజరుకావలసినదిగా కోరడమైనది. అట్లు ఎవరేని అర్చకులు ధూప దీప నైవేద్యం లబ్ది పొందుతున్నవారు హాజరుకాని యెడల వారు దేవుడికి ధూప దీప నైవేద్యం సమర్పించుట లేదని భావించి వారికి ధూప దీప నైవేద్యంద్వారా జమ కాబడుతున్న భ్రుతిని నిలుపుదల చేయుటకు దేవదాయశాఖ ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించబడునని తెలియజేయడమైనది. ఎండోమెంట్ సహాయ కమిషనర్ చిట్టెమ్మ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.

## అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు

# చర్యలు తీసుకోరా: రాగిడి లక్ష్మారెడ్డి

- ఉప్పల్ సర్కిల్లో పేదవాడికో న్యాయం ఉన్నోడికో న్యాయమా
- అనుమతులు ఒక లెక్క నిర్మాణాలు మరో లెక్క అధికారులకు కనపడటం లేదా.?
- క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోరా.?
- డిప్యూటీ కమిషనర్ రాజు కనుసైగల్లో జోరుగా అక్రమ నిర్మాణాలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఉన్నత అధికారులు
- జోనల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోరా
- మున్సిపల్ శాఖ మంత్రి రేవంత్ రెడ్డి అక్రమ నిర్మాణాల పై మాట్లాడరా
- అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోకుండా కమిషనర్ కర్ణన్ మౌనం ఎందుకు



ప్రజావాణిలో అక్రమ నిర్మాణాల పై ఉప్పల్ ఉప కమిషనర్ కు ఫిర్యాదు చేసిన రాగిడి లక్ష్మారెడ్డి.

ఉప్పల్( ప్రశ్న న్యూస్) ఉప్పల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల పై ఉప కమిషనర్ రాజు, టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకుండా లంచాలు తీసుకొని మౌనం వహిస్తున్నారా.? ఫిర్యాదు చేసిన చర్యలపై నామమాత్రము చర్యలు తీసుకొని అటువైపు కూడా కన్నెత్తి చూడడం లేదని బీఆర్ఎస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి ఆరోపించారు. పేద, మధ్యతరగతి ప్రజలు నిర్మాణం చేపడితే హడావుడి చేసి కూల్చివేసే టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే వాటి పై చర్యలు తీసుకోరా అని ప్రజావాణిలో మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆర్ ఎల్ ఆర్ మాట్లాడుతూ ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులు హైకోర్టు ఆర్డర్ ను కూడా ధిక్కరిస్తున్నారని హైకోర్టు ఆర్డర్ ప్రకారం తూతూ మంత్రంగా అక్రమ నిర్మాణాలను సీజ్ చేస్తారు. మరుసటి రోజు బిల్డింగ్ పనులను యధావిధిగా నిర్వహిస్తున్నారని స్పష్టంగా హైకోర్టు ఆర్డర్ ను ఉప్పల్ జిహెచ్ఎంసి అధికారులు ధిక్కరిస్తూ కొందరి నేతల చూపుల్లో పనిచేస్తున్నారని, ఉప్పల్ జిహెచ్ఎంసి కి వచ్చే కోట్లాది రూపాయల ఆదాయం కనుమరుగైపోతుందని అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలికే వారిపై చర్యలు తీసుకోకుండా



రామంతపూర్ శారదా నగర్ లో సీజింగ్ చేసిన ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులు

కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### సీజ్ చేసిన భవనాలలో యధావిధిగా నిర్మాణపరులు.. ఫిర్యాదు చేసిన పట్టించుకోని ఏసిపి

టౌన్ ప్లానింగ్ అధికారులు సీజింగ్ చేసిన బిల్డింగ్ లో పనులు జరుగుతున్న అధికారులు ఏమీ పట్టనట్టుగా ఉండడానికి గల కారణం ఏమిటని ప్రశ్నించారు. ఉప్పల్ సర్కిల్లో అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్న చోటా బడా నాయకుల పై టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు వత్తాసు పలుకుతున్నారని ప్రశ్నించారు. వివిధ దినపత్రికల్లో ప్రచురించిన అక్రమ నిర్మాణాల కథనాలను ఉప్పల్ ఉప కమిషనర్ కు చూపించి వీటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో వివరణ ఇవ్వాలని కోరారు. దానిపై సమాధానం చెప్పలేక డిప్యూటీ కమిషనర్ రాజు మౌనంగా ఉండి పోవడం విడ్డూరంగా మారింది.



రామంతపూర్ ఇంద్రనగర్ లో టౌన్ ప్లానింగ్ అధికారులు సీజింగ్ చేసిన బోర్డును తొలగించిన చర్యలు తీసుకోరా అని ప్రశ్నించిన రాగిడి లక్ష్మారెడ్డి

### సీజ్ చేసిన బోర్డు తొలగించిన చర్యలు ఉండవా.?

రామంతపూర్ డివిజన్ శారద నగర్ లో ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్న బిల్డింగును సీజ్ చేసిన సీజింగ్ బోర్డును తొలగించి పనులు చేపడుతున్న వాటి పై చర్యలు తీసుకోకపోవడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు సీజ్ చేసిన బిల్డింగ్ లు అక్రమ




రామంతపూర్ ఇంద్రనగర్ లో టౌన్ ప్లానింగ్ అధికారులు సీజింగ్ చేసిన బోర్డును తొలగించిన చర్యలు తీసుకోరా అని ప్రశ్నించిన రాగిడి లక్ష్మారెడ్డి

నిర్మాణదారులు సీజ్ బోర్డింగ్ ను తొలగించి నిర్మాణాలు చేపడుతున్నారంటే వారికి టౌన్ ప్లానింగ్ అధికారులు అండదండలు పూర్తిగా ఉన్నాయి కాబట్టే అలాంటి దుశ్చర్యకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉప్పల్ భగయత్ లో భారీ షెడ్ల నిర్మాణం జరుగుతున్న మౌనం ఎందుకు వహిస్తున్నారని ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టి అక్రమ షెడ్లు అక్రమ నిర్మాణం చేపడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు వారిపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని అలాంటి వారి పై వెంటనే చర్యలు తీసుకొని ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి ఉప్పల్ ఉప కమిషనర్ రాజు కు తెలిపారు.

## మౌలిక వసతుల కల్పన దిశగా సర్పంచ్ బరిలోకి

# ముద్దం కవిత - రవీందర్ గౌడ్ దంపతులు

- బూరుగుపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- సర్పంచ్ అభ్యర్థి : ముద్దం కవిత - రవీందర్ గౌడ్ హామీ

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ పదవికి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయ మాజీ డైరెక్టర్ ముద్దం కవిత - రవీందర్ గౌడ్ సేవాభిలాషతో ఎన్నికల బరిలోకి దిగారు. సోమవారం గ్రామ ప్రజలు, మిత్రులు, శ్రేయోభిలాషుల సమక్షంలో ముందుగా స్థానిక పోచమ్మతల్లి, శ్రీ ఆంజనేయస్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి దైవాశీస్సులు తీసుకున్నారు. అనంతరం అంగరంగ వైభవంగా కోరెం ఆర్ఓ కేంద్రానికి చేరుకొని సర్పంచ్ పదవికి తమ నామినేషన్‌ను దాఖలు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ముద్దం కవిత మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని



తెలిపారు. యువత ఆరోగ్యవంతంగా ఎదిగేందుకు ఓపెన్ జిమ్ ఏర్పాటు, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ సమర్థవంతమైన పారిశుద్ధ్య వ్యవస్థ,గడప గడపకూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అలాగే గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, సీసీ రోడ్ల నిర్మాణం,వీధిదీపాల ఏర్పాటు, మహిళల స్వయం ఉపాధి సంఘాలకు ఆర్థిక భరోసా,వృద్ధులు,దివ్యాంగులకు ప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



బూరుగుపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామ ప్రజల సహకారం అత్యవసరమని పేర్కొంటూ, తమను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులను సర్పంచ్ అభ్యర్థి ముద్దం కవిత ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తూ కోరారు.

## మెడిసిటి ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మేడ్చల్ ను సందర్శించిన


# అమెరికాకు చెందిన ప్రముఖ వైద్య విజ్ఞాన సంస్థ

- మయో క్లినిక్ కు చెందిన వైద్య బృందం
- కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ యలమంచలి సత్యన్నారాయణ చౌదరి (వైయస్ చౌదరి)

మేడ్చల్ (ప్రశ్న న్యూస్) ప్రపంచ ప్రఖ్యాతి గడించిన అమెరికాలోని మినిసోటా కు చెందిన వైద్య విజ్ఞాన సంస్థ మయో క్లినిక్ కు చెందిన ప్రముఖ గ్యాస్ట్రోఎంటిరియాలజిస్టు డా. శాంతి స్వరూప్ వేగి, బృందం నేడు మేడ్చల్ లోని మెడిసిటి ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎం ఐ ఎం ఎస్) ను సందర్శించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి శ్రీ యలమంచలి సత్యన్నారాయణ చౌదరి (వైయస్ చౌదరి), గౌరవనీయులైన శాసనసభ్యులు, ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ వారు ముఖ్య అతిథిగా హాజరైనారు. మెడిసిటి ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కు చెందిన అధ్యాపక బృందం తో పాటూ యాజమాన్యం కూడా పాల్గొన్న ఈ ప్రత్యేక సమావేశంలో మయో వైద్య విజ్ఞాన సంస్థకు చెందిన ప్రతినిధి బృందం సంస్థకు చెందిన పలు విషయాలపై అవగాహన కలిపించారు.అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ యలమంచలి సత్యన్నారాయణ చౌదరి (వైయస్ చౌదరి) మాట్లాడుతూ ఎన్నో ఒడిదొడుకులను దాటుకొని (ఎం ఐ ఎం ఎస్) ఈ స్థితికి చేరుకొందని ప్రశంసించారు. కేవలం దనార్జనే లక్ష్యంగా కాకుండా నాణ్యమైన వైద్య సేవలను అవసరమైన వారికి అందించడానికి సంస్థ ఎంతో కృషి చేస్తోందని అన్నారు. రానున్న రోజులలో సంస్థకు మంచి భవిష్యత్తు ఉందని అందుకై అందరూ కలసి కట్టుగా పని చేయాలని మయో క్లినిక్ లాంటి ప్రపంచ స్థాయి సంస్థలు తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు.తర్వాత మయో క్లినిక్ కు చెందిన ప్రముఖ గ్యాస్ట్రోఎంటిరియాలజిస్టు డా. శాంతి స్వరూప్ వేగి మాట్లాడుతూ ప్రస్థుత పర్యటన వ్యక్తిగత స్థాయిలో జరిగినప్పటికి మెడిసిటి ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ను సందర్శించి ఇక్కడి విషయాలపై అవగాహన కలిపించుకోవడం జరిగిందన్నారు. భవిష్యత్తులో దీనిని మరింత అభివృద్ధి చెందించడానికి అవసరమైన రీతిలో మయో క్లినిక్ వారితో సంప్రదించి కలసి పని చేసే దిశగా దృష్టి సారిస్తానని తెలిపారు. అనంతరం మయో క్లినిక్ బృందం మరియు ముఖ్య అతిథి శ్రీ యలమంచలి సత్యన్నారాయణ చౌదరి (వైయస్ చౌదరి) తో కలసి మెడిసిటి ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ యొక్క వైద్య కళాశాల, మెడిసిటి హాస్పిటల్ తో పాటూ షేర్ ఇండియా వైద్య పరిశోధనా సంస్థ ప్రాంగణాలను సందర్శించి అక్కడి విశేషాలు అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమాలలో శ్రీ యలమంచలి సత్యన్నారాయణ చౌదరి (వైయస్ చౌదరి), విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు, ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ తో పాటూ డా. శాంతి స్వరూప్ వేగి, గ్యాస్ట్రో ఎంటిరియాలజిస్టు, మయో వైద్య విజ్ఞాన సంస్థ, అమెరికా మరియు డా. వియస్ వి ప్రసాద్, వ్యవస్థాపకులు, లోటస్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ – ప్రొఫెసర్ కె శివరామ కృష్ణ, ప్రసిడెంట్, ఎం ఐ ఎం ఎస్ డా. దేవేంద్ర సింగ్, ప్రిన్సిపాల్, ఎం ఐ ఎం ఎస్‌బీ డా. శైలేంద్ర, వైస్ ప్రిన్సిపాల్, ఎం ఐ ఎం ఎస్ మరియు మెడికల్ కళాశాల మరియు హాస్పిటల్ కు చెందిన వైద్య విభాగాలకు చెందిన అధిపతులు పాల్గొన్నారు.



# అఖండ 2 అదిరిపోయే బోణీ చేయాలి



డిసెంబర్ నెల వచ్చేసింది. ఏడాదిలో చివరి మంత్ కావడంతో బాక్సాఫీస్ పరంగా ఎలాంటి ఘనమైన బ్లాక్ బస్టర్లు, వీడ్కోలు దక్కుతాయోనని ఇండస్ట్రీ ఎదురు చూస్తోంది. నవంబర్ లో గర్ల్ ఫ్రెండ్, రాజు వెడ్స్ రాంబాయి, ఆంధ్రకింగ్ తాలూకా లాంటి సక్సెస్ ఫుల్ మూవీస్ ఉన్నాయి కానీ వారాల తరబడి ఉమ్మడి రాష్ట్రాల థియేటర్లను హౌస్ ఫుల్ చేసినవి లేవు. ఒకచోట వసూళ్లు బాగుంటే మరోచోట డల్లుగా కనిపిస్తాయి. కొన్ని ఏరియాలు లాభాలు చూస్తే మరికొన్ని బ్రేక్ ఈవెన్ కష్టమనేలా ఉంటాయి. మళ్ళీ పుష్ప 2, ఓజి, కాంతార 1 రేంజ్ బొమ్మ కోసం ట్రేడ్ ఆసక్తిగా వెయిట్ చేస్తోంది. దానికి శ్రీకారం చుట్టే బాధ్యత అఖండ 2 తాండవం మీదే ఉంది.కంటెంట్ మీద నమ్మకంతో ముందు రోజే ప్రీమియర్లు వేస్తున్నారు. ఏపీ తెలంగాణ వ్యాప్తంగా ఇవి ఉంటాయని నిర్మాత క్లారిటీ ఇచ్చేశారు కాబట్టి ఇవి పరిమితంగా వేస్తారనే టెన్షన్ అభిమానులకు అక్కర్లేదు. డిసెంబర్ 4 రాత్రి థియేటర్ల దగ్గర ఓ రేంజ్ లో హడావిడి ఉంటుంది. అర్ధరాత్రి వచ్చే టాక్ కోసం మూవీ లవర్స్ మాత్రమే కాదు ఇండస్ట్రీ వర్గాలు కూడా ఆసక్తిగా చూస్తాయి. పాజిటివ్ వస్తే చాలు వసూళ్ల విధ్వంసం మొదలైపోతుంది. ఎందుకంటే ఓజి తర్వాత టాలీవుడ్ కు మాస్ బొమ్మ పడలేదు. డిజాస్టర్ టాక్ వచ్చినా సరే మాస్ జాతర రెండు వారాలు స్టాండ్ అయ్యిందంటే కారణం ఆ వర్గం ఆడియన్స్ కరువే. దర్శకుడు బోయపాటి శీను కాన్ఫిడెన్స్ చూస్తుంటే డబుల్ హ్యాట్రిక్ కి శ్రీకారం చుట్టినట్టే ఉంది. కేవలం ఒక డ్యూయెట్ మాత్రమే పెట్టి మిగిలినవన్నీ ఆధ్యాత్మిక గీతాలు కంపోజ్ చేసిన తమన్ ఈసారి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో ఆడియన్స్ ని రెట్టింపు మెప్పించాల్సి ఉంటుంది.



# ఎట్టకేలకు పెళ్లి చేసుకున్న సమంత-రాజ్ నిడిమోరు..

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత డైరెక్టర్ రాజ్ నిడిమోరును పెళ్లి చేసుకుని అందరికీ షాకిచ్చింది. నేడు కోయంబత్తూరులోని ఈషా ఫౌండేషన్‌లో వీరిద్దరు ఒక్కటయ్యారు. ఈ వివాహం అతికొద్ది మంది సమక్షంలో జరిగినట్లు సినీ వర్గాలు తెలిపాయి. ఇక ఇందులో సమంత పూర్తిగా రెడ్ కలర్ చీర కట్టుకుని కనిపించి అందరి దృష్టిని ఆకర్షించగా.. రాజ్ అందుకు తగినట్లుగా రెడీ అయ్యాడని తెలుస్తోంది. మొదటి వీరిద్దరు లింగ భైరవ ఆలయంలో స్వామి దర్శనం చేసుకుని పెళ్లి బంధంలోకి అడుగుపెట్టారు. ఈ విషయం కాస్త బయటకు రావడంతో అది తెలుసుకున్న వారంతా షాక్‌కు గురవుతున్నారు. మరికొందరు మాత్రం కంగ్రాట్స్ చెబుతున్నారు. ఇక ఈ విషయాన్ని ఈ జంట త్వరలోనే అధికారికంగా ప్రకటించి సినీ ప్రముఖుల సమక్షంలో రిసెప్షన్ కూడా చేసుకోబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. కాగా, ఇది సమంతకు, రాజ్ నిడిమోరుకు రెండో పెళ్లి కావడం గమనార్హం. ఇప్పటికే రాజ్ శ్యామాలిదేను 2015లో పెళ్లి చేసుకోగా.. వీరికి ఓ కూతురు కూడా ఉంది. ఇక ఇటీవల వీరిద్దరి మధ్య మనస్పర్థలు తలెత్తడంతో విడిపోయినట్లు తెలుస్తోంది. ఇక అప్పటి నుంచి రాజ్ సమంతతో రిలేషన్‌ను కొనసాగిస్తున్నాడు. ఆమెతో ఉంటూ జాగ్రత్తగా చూసుకుంటున్నాడట. ఇన్నాళ్లకు వీరిద్దరు ఎవరికీ తెలియకుండా పెళ్లి చేసుకున్నారు. ఇక సమంత విషయానికొస్తే.. ఆమెకి కూడా ఇది రెండో పెళ్లి. 'ఏ మాయ చేసావే' చేసావే సినిమాతో నాగచైతన్యను ప్రేమించి పెళ్లి చేసుకుంది. కానీ వీరి కాపురం ఎక్కువ కాలం నిలవలేదు.

# అరడజను రిలీజులతో దిల్ రాజు ప్లానింగ్



గత ఏడాది సంక్రాంతికి వస్తున్నాంతో ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్, గేమ్ ఛేంజర్ రూపంలో డిజాస్టర్ ఒకేసారి చవిచూసిన దిల్ రాజు బ్యానర్ తర్వాత స్పీడ్ తగ్గించింది. డిస్ట్రిబ్యూషన్ పరంగా యాక్టివ్ ఉన్నప్పటికీ ప్రొడక్షన్ మాత్రం నెమ్మదిగా అడుగులు వేస్తోంది. నితిన్ తమ్ముడు ఊహించని షాక్ ఇవ్వడం దిల్ రాజుకి పెద్ద స్ట్రోక్. కార్తీ ఖైదీ రేంజ్ లో దీని మీద నమ్మకం పెట్టుకుంటే అంత దారుణంగా పోతుందని ఎక్స్ పెక్ట్ చేయలేదు. దెబ్బకు నితిన్ తోనే అనుకున్న ఎల్లమ్మని పెండింగ్ లో పెట్టి దేవిశ్రీ ప్రసాద్ ని హీరోగా పరిచయం చేయడం దగ్గర ఆగిపోయింది. దీనికి సంబంధించి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ ఏడాది ఎలా ఉన్నా 2026లో ఎస్విసి దూకుడు ఓ రేంజ్ లో ఉండబోతోంది. గోవాలో జరుగుతున్న ఫిలిం ఫెస్టివల్ లో పాల్గొన్న దిల్ రాజు, శిరీష్ మాటలను బట్టి చూస్తే ఇది స్పష్టమవుతోంది. అక్షయ్ కుమార్ హీరోగా సంక్రాంతికి వస్తున్నాం హిందీ రీమేక్ దాదాపు ఫిక్స్ అయిపోయింది. సల్మాన్ ఖాన్ – దర్శకుడు వంశీ పైడిపల్లి ప్రాజెక్టు తాజాగా లాక్ చేశారు. వకీల్ సాబ్ తర్వాత పవన్ కళ్యాణ్ తో మరో మూవీ ట్రై చేస్తున్న దిల్ సోదరులకు గ్రీన్ సిగ్నల్ వచ్చినట్టే కనిపిస్తోంది. విజయ్ దేవరకొండ రౌడీ జనార్ధనతో పాటు ఆశిష్ మూవీ ఒకటి, ఎల్లమ్మ కూడా వచ్చే సంవత్సరమే బాక్సాఫీస్ మీద దాడి చేయబోతున్నాయి. ఇలా మొత్తం అరడజను రిలీజులతో దిల్ రాజు సంస్థ కళకళలాడనుంది. ఎలాగూ డిస్ట్రిబ్యూషన్ కార్యకలాపాలు కొనసాగుతాయి. సంక్రాంతి బరిలో ఉన్న మన శంకరవరప్రసాద్ గారు, అనగనగా ఒక రాజు నైజామ్ హక్కులు దిల్ రాజు ఖాతాలోనే చేరాయి. వేరేవి కూడా ట్రై చేస్తున్నారు. పెద్ద ఎత్తున పెద్దిని తీసుకునే ప్లాన్ లో కూడా ఉన్నారట. మైత్రి ప్రొడక్షన్ పార్ట్ నర్ కాబట్టి ఏ మేరకు దక్కుతుందో చూడాలి. కన్నడ నుంచి వచ్చిన హోంబాలే, కెవిఎన్ లాంటి సంస్థలు దూసుకుపోతున్న టైంలో దిల్ రాజు లాంటి అగ్ర నిర్మాతలు ఈ మాత్రం పికప్ చేయడం చాలా అవసరం. పెట్టుబడులు వందల కోట్లలో ఉండబోతున్నాయి.

# నేను విజయ్‌కి సలహాలిచ్చే స్థాయిలో లేను



కోలీవుడ్ స్టార్ హీరో కమల్ హాసన్ కేరళలో జరిగిన హార్టస్ ఆర్ట్ అండ్ లిటరేటర్ ఫెస్టివల్‌కు హాజరయ్యారు. ఇందులో పలు ప్రశ్నలు ఎదురవగా.. ఆయన సమాధానాలు చెప్పారు. అంతేకాకుండా కొత్తగా పార్టీ స్థాపించి రాజకీయాల్లోకి రాబోతున్న విజయ్‌కి ఏమైనా సలహాలు ఇస్తారా? అని యాంకర్ ప్రశ్నించగా.. ఈ విషయంపై స్పందిస్తూ.. "నా సోదరుడు విజయ్‌కి సలహాలిచ్చేందుకు ఇది సరైన సమయం కాదు. నేను ఆయనకు సలహాలిచ్చే స్థాయిలో లేను. అతనికి నాకు ఎంతో అనుభందం ఉంది. అనుభవమే అన్నింటికంటే గొప్ప గురువు, మనుషులు పక్షపాంగా ఉంటారేమో కానీ అనుభవానికి అటువంటి హద్దులు ఉండవు. అనుభవమే అన్ని పాఠాలను నేర్పిస్తుంది" అని అన్నారు. కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు ప్రత్యక్షంగా విమర్శించకపోయినా, పరోక్షంగా విజయ్‌ని రాజకీయ వాతావరణం ఎలా ఉండబోతుందో అప్రమత్రం చేసినట్లుగా అనిపిస్తుంది. అయినా కూడా విజయ్ ప్రతిష్టను దెబ్బతీయకుండా, విమర్శలు చేయకుండా, ఎంతో గౌరవంగా స్పందించడం కమల్ వ్యక్తిత్వాన్ని మరింత ఎత్తులో నిలబెట్టింది. ఈ వ్యాఖ్యలు బయటకు వచ్చిన వెంటనే సోషల్ మీడియాలో పెద్ద చర్చ మొదలైంది. కొంతమంది షాక్ అవుతూ కమల్ పరోక్షంగా విజయ్‌కి 'పాలిటిక్స్ ఈజీ కాదు' అని చెప్పారని అభిప్రాయపడుతుండగా, మరికొందరు "ఇది పెద్దమనిషి చేసిన సాఫ్ట్ వార్నింగ్" అని వ్యాఖ్యానిస్తున్నారు. సినీ పరిశ్రమలో ఇద్దరూ పెద్ద స్టార్‌లు కావడంతో, రాజకీయ రంగంలో వారు ఎలా ముందుకు వెళ్తారనేది అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. విజయ్ కొత్త పార్టీపై ప్రజలలో భారీ ఆసక్తి ఉండగా, కమల్ హాసన్ నుంచి వచ్చిన ఈ స్పందన రాజకీయ వర్గాల్లో కూడా హాట్ టాపిక్‌గా మారింది.

# 'దండోరా' 'పిల్లా'కు భారీ రెస్పాన్స్



ఓ అబ్బాయి అమ్మాయిని ప్రేమించటం కష్టం కాకపోవచ్చు.. కానీ ఆ అమ్మాయి నుంచి ప్రేమ సిగ్నల్ అందుకోవాలంటే మాత్రం నానా తిప్పలు పడాల్సిందే.ఐ లవ్ యూ చెప్పిన తర్వాత ప్రేయసి ఏమంటుందోనని పడే టెన్షన్ మామూలుగా ఉండదు. ఇలాంటి సమయంలో ప్రేమికుడికి ప్రేయసి ఓకే చెప్పేస్తే.. ఎలా ఉంటుంది.. అతని మనసు ఎలా ఊయల ఊగుతుంది. ఇద్దరు కలిసి ఎవరికీ తెలియకుండా కళ్లతో మాట్లాడుకునే మాటలు, సైగలు చూడచక్కగా ఉంటాయి. ఇంతకీ ప్రేమికుల పయనం ఎలా ఉంటుందో తెలుసుకోవాలంటే మాత్రం 'దండోరా' సినిమా చూడాల్సిందే అంటున్నారు మేకర్స్. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న ఈ చిత్రం డిసెంబర్ 25న విడుదల కానుండగా.. ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా రిలీజైన లవ్ సాంగ్ 'పిల్లా'కు సూపర్ రెస్పాన్స్ వచ్చింది.

# ఆ ప్రదేశాన్ని తెలుగు వాళ్ళు నాశనం చేస్తున్నారు



టాలీవుడ్ నటులు కొందరు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు.ఇటీవల రాజమౌళి హనుమాన్‌పై చేసిన కామెంట్స్ ఎంత దుమారం రేపాయో ప్రత్యేకంగా చెప్పాల్సి పని లేదు. అలాగే ఈ విషయంపై ఆగ్రహం వ్యక్తం చేసిన హనుమాన్ భక్తులు ఆయనపై విమర్శలు చేశారు. అంతేకాకుండా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నా ఈ వివాదం ఇంకా కొనసాగుతుండగా.. మరో నటుడు తెలుగు వారి వల్లే ఓ పవిత్ర ప్రదేశం నాశనం అవుతుందని చేసిన కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి. అసలు విషయంలోకి వెళితే.. నటుడు శివాజీరాజా క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఎన్నో చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం పలు చిత్రాల్లో తండ్రి పాత్రల్లో నటిస్తూ తన నటనతో అందరినీ కన్నీరు పెట్టుకునేలా చేస్తున్నారు. ఇటీవల ఓ విలేజీ ప్రేమ కథగా తీసిన 'రాజ్ వెడ్స్ రాంబాయి' చిత్రంలో హీరోగా తండ్రిగా నటించి ప్రశంసలు అందుకున్నారు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శివాజీ రాజా అరుణాచలం గురించి షాకింగ్ కామెంట్స్ చేశారు. "మేము అరుణాచలంకు గత 30 ఏళ్లుగా వెళ్తూనే ఉన్నాం. నాకు అక్కడ భూమి కూడా ఉంది. ఇల్లు కట్టాలని అనుకున్నా సాధ్యపడలేదు. నేను, మా మిసెస్, మా వాళ్లు వెళ్లితే ఎలాంటి హంగులు లేకుండా దండం పెట్టుకుని రావడం మా అలవాటు. నేను, రాజా రవీంద్ర కూడా అక్కడికి రెగ్యులర్‌గా వెళ్తాం. ఈ మధ్య చాలా మంది అరుణాచలం ను ఒక టూరిస్ట్ ప్లేస్‌లా చూస్తున్నారు. "ఒక్కసారి వెళ్లి చూద్దాం", "వెకేషన్ ట్రిప్ లా చేద్దాం" అంటూ ఆసక్తితో వెళ్లేవాళ్లు పెరుగుతున్నారు.కానీ వాళ్లు వెళ్లిన తర్వాత అక్కడి వాతావరణం మెల్లగా మారిపోతుంది. రమణాశ్రమం అసలు చాలా సైలెంట్‌గా, ప్రశాంతంగా ఉండే ప్రదేశం. వెంకటేష్, ఇళయరాజా వంటి వారు కూడా అక్కడికి ప్రశాంతంగా ఉండటం కోసం వచ్చి వెళ్లిపోతారు.

# పెళ్లిపై కాజోల్ వివాదాస్పద కామెంట్స్



బాలీవుడ్ హీరోయిన్లు కాజోల్, ట్వింకిల్ ఖన్నా ఓ టాక్ షోలో హోస్టులుగా వ్యవహరిస్తున్నారు. ఇందులోకి పలు బాలీవుడ్ సెలబ్రిటీలను పిలిచి సందడి వాతావరణాన్ని నెలకొల్పుతూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఇక ఇటీవల జరిగిన ఎపిసోడ్‌లో కాజోల్ పెళ్లిపై పలు కామెంట్స్ చేసి వివాదంలో చిక్కుకుంది. "పెళ్లికి కూడా ఎక్స్‌పైరీ డేట్ ఉండాలి. ఇద్దరూ సంతోషంగా లేని పరిస్థితిలో రీన్యువల్ ఆప్షన్ ఉండటం తప్పేం లేదు. నచ్చని వారితో బలవంతంగా జీవించడం ఎందుకు?" అని చెప్పడం పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యాఖ్యలకు ట్వింకిల్ ఖన్నా కూడా మద్దతు పలికినప్పటికీ ఈ షోలో అతిథులుగా హాజరైన విక్కీ కౌశల్, కృతి సనన్ మాత్రం దీన్ని సరైన ఆలోచన కాదని వ్యతిరేకించారు. ప్రస్తుతం కాజోల్ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు ఆమెపై తీవ్రంగా ట్రోలింగ్ మొదలెట్టారు. కాజోల్ వ్యాఖ్యలు వివాహ బంధం విలువను తగ్గించేలా ఉన్నాయని ఇలాంటి ఆలోచనలు సమాజానికే ప్రమాదకరమని ఆమె వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే సెలబ్రిటీలు ఏదైనా మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరిస్తున్నారు. ఇక ఇది గమనించిన కాజోల్ ఈ విషయంపై స్పందించింది. తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకోవద్దంటూ క్లారిటీ ఇచ్చింది.షోలో సరదాగా జరిగిన చర్చను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదు. మా సంభాషణ హ్యూమర్ కోణంలోనే ఉంటాయి. ప్రతి మాటను నిజ జీవిత సలహాగా భావించకండి" అని చెప్పింది. అలాగే ఈ విషయంపై ట్వింకిల్ ఖన్నా కూడా స్పందిస్తూ.. "మేము చేసే కామెడీ చిట్‌చాట్ కోసం ప్రతి ఎపిసోడ్ ముందే డిస్క్లమర్ ఇస్తున్నాం. ఇది పూర్తిగాకామెడీ షో మాత్రమే కాబట్టి మేము ఏం మాట్లాడినా సరే ఫన్నీగా తీసుకోండి. కానీ సీరియస్‌గా తీసుకోవద్దని కోరుకుంటున్నాను" అని చెప్పుకొచ్చింది. అయినప్పటికీ కాజోల్‌పై వస్తున్న ట్రోలింగ్ ఆగడం లేదు. ఈ విషయంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏదో నోటికొచ్చినట్లు మాట్లాడేసి ఆ తర్వాత సరదా అనడం సెలబ్రిటీలకు బాగా అలవాటైపోయింది.మీ సరదాల కోసం సంస్కృతి, సంప్రదాయాల్ని అవమానించడం ఎంతవరకు కరెక్ట్.. అంటూ ఇద్దరినీ తెగ వాయించేస్తున్నారు.

# ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్న రెండో విడత నామినేషన్

**కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మనోరాబాద్ మండలం రైతు వేదికలో గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత నామినేషన్ ప్రక్రియ కార్యక్రమాన్ని ఆదివారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండో విడత నామినేషన్ సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని ఈ ప్రక్రియ ఎనిమిది మండలాలలో కొనసాగుతుందన్నారు .మనోరాబాద్, తూప్రాన్ ,చేగుంట నార్సింగ్, తూప్రాన్ రెవెన్యూ డివిజన్ పరిధిలో కొనసాగుతుందని, అలాగే మెదక్ రెవెన్యూ డివిజన్ పరిధిలో మెదక్, రామయంపేట్, శంకరంపేట్, నిజాంపేట్ ,ఈరోజు నుంచి మొదలై మూడు రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.నామినేషన్ వేసే అభ్యర్థులు నూతన బ్యాంక్ అకౌంట్ తప్పనిసరి అని తెలిపారు. పాత ఎకౌంట్లు చెల్లుబాటులో ఉండవని పేర్కొన్నారు సర్పంచ్ ,వార్డు మెంబర్ నామినేషన్ వేసే అభ్యర్థులు ఈ నిబంధనలను తప్పనిసరిగా ఆచరించాలన్నారు కొత్త బ్యాంక్ అకౌంట్లకు ఓపెనింగ్ చేసే విషయంలో అందరు బ్యాంకు మేనేజర్స్ కు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని వివరించారు రిజర్వేషన్ స్థానాలలో పోటీ చేసే అభ్యర్థులు కుల ధ్రువీకరణ పత్రం, లేదా ఫామ్ -03 గెజిటెడ్ ఆఫీసర్స్ డిక్లరేషన్ తప్పనిసరి అన్నారు ఎన్నికల నిబంధనలను అందరూ తప్పక పాటించాలని. సర్పంచి వార్డ్ మెంబర్ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులకు సలహాలు సూచనలు అందించడానికి హెల్ప్ డెస్కు ఏర్పాటు చేశామని వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల నియమావళి అందరూ పాటించాలన్నారు. ఏ విధమైన ప్రలోభాలకు లోను కాకు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినామని కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మనోరాబాద్ ఎంపీడీవో, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు పునరుద్ధరణకు కీలక చర్యలు

**ఎంపీ గడ్డం వంశీ కృష్ణ**



మంథని ( ప్రశ్న న్యూస్) రామగుండం ప్రాంతంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు కోసం గత రెండు సంవత్సరాలుగా జరుపుతున్న కృషిని మరో ముందడుగుకు తీసుకెళ్లినట్లు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ తెలిపారు. ఈ విషయం పై అనేకసార్లు సివిల్ ఏవియేషన్ మంత్రి రామ్మోహన్ నాయుడును ప్రత్యక్షంగా కలిసి మాట్లాడిన.. విషయాన్ని ఎంపీ గుర్తుచేశారు. మొదట ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా పరిశీలించిన సైట్‌లో కొండలు ఉండటం, అడ్డంకులు ఉండటం వల్ల వారు ఆ లొకేషన్‌ను రిజెక్ట్ చేశారు. కానీ మేము మళ్లీ వారిని ఒత్తిడి చేసి, ప్రీ-ఫీజిబిలిటీ స్టడీని కొత్త లొకేషన్‌పై నిర్వహించేలా చర్యలు తీసుకున్నాం. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రూపాయలు 50 లక్షలు ప్రీ-ఫీజిబిలిటీ స్టడీ కోసం సెంటర్‌కు చెల్లించినట్లు ఎంపీ తెలిపారు. ఈ స్టడీని వేగవంతం చేయడానికి సోమవారం కూడా సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీలో మంత్రి రామ్మోహన్ నాయుడును మరోసారి కలిసి చర్చలు జరిపినట్లు వంశీకృష్ణ వెల్లడించారు. వారు నాకు హామీ ఇచ్చారు. డిసెంబర్ 3 లేదా 4 లలో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా టీమ్ రామగుండం ప్రాంతాన్ని సందర్శించి, కొత్త ల్యాండ్ సర్వే చేస్తుంది. ప్రీ-ఫీజిబిలిటీ స్టడీ పూర్తయ్యాక భూసేకరణ, తుది నిర్ణయాలకు వెళ్లే అవకాశం ఉంటుంది. అని ఎంపీ చెప్పారు. ఎయిర్ పోర్ట్ స్థాపన వల్ల రామగుండం, సింగరేణి ప్రాంతం, పెద్దపల్లి, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాలు సహా మొత్తం పరిసర ప్రాంతాల అభివృద్ధికి ఎంతో మేలు జరుగుతుందని ఎంపీ వంశీకృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇది ఒక భారీ ఆర్థిక అవకాశాన్ని తీసుకొస్తుంది. అందరూ సహకరించాలి. మీ ఆశీర్వాదంతో రామగుండంలో ఎయిర్‌పోర్ట్ వచ్చేవరకు నేను నిరంతరం కృషి చేస్తాను, అని ఎంపీ గడ్డం వంశీకృష్ణ చెప్పారు.

# మంథని నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన MD . ఆరిఫోద్దిన్



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండల పరిధిలోని మర్యాదపూర్వకంగా కలిసి. శాలువాతో సన్మానించి.శుభాకాంక్షలు తెలియజేసిన మంథని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం నాయకులు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మంథని డివిజన్ కన్వీనర్ గోగుల రాజిరెడ్డి, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయ్ కుమార్ , BJP పార్టీ మంథని మాజీ పట్టణ అధ్యక్షులు. బూడిద తిరుపతి, విద్యార్థి జేఏసీ నాయకుడు బెజ్జంకి డిగంబర్, భారతీయ జనతా పార్టీ మాజీ పట్టణ ఉపాధ్యక్షులు గుడ్ల గురువేష్,. దళిత నాయకులు దాసరి దుర్గయ్య కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ పోలీస్ స్టేషన్ గా శామీర్పేట్




మేడ్చల్( ప్రశ్న న్యూస్) దేశవ్యాప్తంగా ఎంహెచ్ఏ ఎంపిక చేసిన ఉత్తమ పోలీస్ స్టేషన్ లో మేడ్చల్ జిల్లా శామీర్పేట్ పోలీస్ స్టేషన్ నిలిచింది. దేశవ్యాప్తంగా 7 స్థానంలో ఉండగా తెలంగాణలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. పోలీస్ స్టేషన్ పనితీరు రికార్డుల నిర్వహణ బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, ఫిర్యాదుదారులకు పరిష్కార మార్గాలను ఎంహెచ్ఏ పరిగణ లోకి తీసుకొని తెలంగాణలో నెంబర్ వన్ పోలీస్ స్టేషన్ గా గుర్తింపుని ఇచ్చింది.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోటీ చేసే అభ్యర్థులకు అవగాహన కల్పించే అంశాలు

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**పబ్లిక్ మీటింగ్ పెట్టుకోవడానికి అనుమతులు**

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) వివిధ రాజకీయ పార్టీ ల ప్రతినిధులు అలాగే పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ ప్రచారం కోసం పబ్లిక్ మీటింగ్ పెట్టుకోవడానికి, ర్యాలీ లు నిర్వహించడానికి, మైకులు పెట్టుకోవడానికి సంబంధిత మండల తహసీల్దార్ కి అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవలిసి ఉంటుంది.. అప్పుడు ఆ తహసీల్దార్ స్థానిక %ూనూ% ద్వారా వారికి అనుమతి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

పోలింగ్ పరిసమాప్తం కావడానికి నిర్ణయించిన సమయానికి ముందు 44 గంటల నుండి బహిరంగ సభలను నిర్వహించటం, ఊరేగింపులు చేయడం నిషిద్ధం అని అన్నారు. అనుమతి పొందిన బహిరంగ సమావేశాలు అలాగే రోడ్ షో ల వద్ద లౌడ్ స్పీకర్లు ఉదయం 6 గంటల నుండి రాత్రి పది గంటల మధ్య మాత్రమే ఉపయోగించాలన్నారు.
ఈ నిబంధనను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే పోలీస్ అధికారులు లౌడ్ స్పీకర్ లను జప్తు చేయడానికి అధికారం కలిగి ఉంటారని పేర్కొన్నారు.

**ఎన్నికల ప్రచారానికి వాహనాల వినియోగం**

సర్పంచ్ పదవికి పోటీ చేసే అభ్యర్థులు గ్రామపంచాయతీ పరిధిలో తమ ప్రచారానికి ఒక వాహనాన్ని ఉపయోగించడానికి అనుమతి ఇస్తారని తెలిపారు. అట్టి అభ్యర్థులు ప్రచారానికి వినియోగించేందుకు ప్రతిపాదించిన వాహనాల వివరాలను సంబంధిత తాసిల్దార్లకు ముందుగా తెలియజేయాల్సి ఉంటుందన్నారు.వార్డు సభ్యుని పదవికి పోటీ చేసే అభ్యర్థులు ప్రచారం కోసం ఎలాంటి వాహనాన్ని ఉపయోగించకూడదు అని వివరించారు.

**- పోలింగ్ రోజున వాహనాల వినియోగం**

పోలింగ్ రోజున గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ చేసే అభ్యర్థులు ఒక వాహనాన్ని ఉపయోగించేందుకు మాత్రమే అనుమతిస్తారు అని తెలిపారు.పోలింగ్ రోజున ఇతర వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరు అని అన్నారు.వార్డు విస్తీర్ణం చాలా తక్కువ ఉంటుంది కాబట్టి వార్డు మెంబర్ పదవికి పోటీ చేసే అభ్యర్థులకు వాహన అనుమతి ఉండదు అని చెప్పారు.



**-వాహన అనుమతులు**

సంబంధిత తహసిల్దార్లు నిర్ణిత నమూనాలో గ్రామపంచాయతీ సర్పంచ్ పదవులకు పోటీ చేసే అభ్యర్థులకు మాత్రమే వాహన పర్మిట్లను జారీ చేస్తారు అని అన్నారు.వాహన పర్మిట్ అసలు ప్రతి వాహనం ముందు వైపు అద్దంపై అభ్యర్థులు అతికించాల్సి ఉంటుంది అని పేర్కొన్నారు.

# దేశాయిపల్లి గ్రామ సర్వతోముఖాభివృద్ధి దిశగా కృషి చేస్తా

**- దేశాయిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి : నిమ్మ భాగ్యలక్ష్మి - శ్రీనివాస్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం దేశాయిపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల బరిలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత నిమ్మ శ్రీనివాస్ సతీమణి నిమ్మ భాగ్యలక్ష్మి - శ్రీనివాస్ దంపతులు సోమవారం ఘనంగా తమ నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక గ్రామ ప్రజలు, శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ నాయకుల సమక్షంలో బోయినిపల్లి ఆర్ఓ కార్యాలయంలో ఆమె తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి నిమ్మ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ దేశాయిపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పనతో పాటు ప్రతి గడపకూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటానన్నారు. గ్రామ అభివృద్ధికి తనకు అవకాశం కల్పించాలని, గ్రామ ప్రజలు ఆశీస్సులతో ఆదరించి అత్యధిక మెజార్టీతో సర్పంచ్‌గా గెలిపించాలని నిమ్మ భాగ్యలక్ష్మి - శ్రీనివాస్ దంపతులు గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రజాస్వామ్యానికి ఓటే బలం

**- బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ : రమాకాంత్**

**- ప్రజలకు స్థానిక ఎన్నికలపై అవగాహన కల్పించిన బోయినిపల్లి పోలీసులు**




బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంతో పాటు విలాసాగర్ గ్రామంలో సోమవారం బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ నేతృత్వంలో స్థానిక ఎన్నికలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల ప్రక్రియ ప్రజాస్వామ్యానికి ఓటు పునాది అని పోలీసులు తెలియజేశారు. "స్థానిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుతంగా, భయాందోళనలు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి అభ్యర్థి, కార్యకర్త తప్పనిసరిగా పాటించాలి. డబ్బు, మద్యం, ప్రలోభాలకు లోనుకాకుండా నిష్పక్షపాతంగా ఓటు వేయాలి. ఏవైనా అక్రమాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయి చర్యలు తీసుకుంటోంది" అని తెలిపారు.ఈ అవగాహనా కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో పాటు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఎన్నికలకు సంబంధించిన విషయాలపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# గుండన్నపల్లి గ్రామ అభివృద్దే ధ్యేయంగా కృషి చేస్తా

**- గుండన్నపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి : కొప్పుల లావణ్య - నగేష్ దంపతులు**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం గుండన్నపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల బరిలో కొప్పుల లావణ్య - నగేష్ దంపతులు సోమవారం ఘనంగా తమ నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక గ్రామ ప్రజలు, శ్రేయోభిలాషుల సమక్షంలో ఒగ్గుడోలు కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలతో స్తంభంపల్లి ఆర్ఓ కార్యాలయంలో ఆమె తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి కొప్పుల లావణ్య మాట్లాడుతూ గుండన్నపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పనతో పాటు ప్రతి గడపకూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటానన్నారు. గ్రామ అభివృద్ధికి తనకు అవకాశం కల్పించాలని, గ్రామ ప్రజలు ఆశీస్సులతో ఆదరించి అత్యధిక మెజార్టీతో సర్పంచ్‌గా గెలిపించాలని కొప్పుల లావణ్య- నగేష్ దంపతులు గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సర్పంచ్ బరిలో ఆర్ల నాగరాజు

**సూరయ్య పల్లె సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేశారు.**

**- అభివృద్ధి కోసం నిరంతర కృషి చేస్తా. ఆర్ల నాగరాజు.**



సూరయ్య పల్లె ఓటర్లు. ఏ నోట విన్న నాగరాజుకే మా ఓటు అంటున్న సూర్య పల్లె గ్రామ ప్రజలు. మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండల పరిధిలోని స్థానిక సంస్థలు ఎన్నికల్లో సూరయ్య పల్లె గ్రామం నుంచి ఆర్ల నాగరాజ్ యువ అడ్వకేట్ సర్పంచ్ బరిలో నామినేషన్ వేశారు శ్రీపాదరావు సౌజన్యంతో శ్రీధర్ బాబు ఆశీస్సులతో శీను బాబు ప్రేమతో సూరయ్య పల్లె గ్రామ సర్పంచ్ గా నేను పోటీలో ఉన్నానని శ్రీధర్ బాబు ఆశీర్వదిస్తే గ్రామాన్ని మూడు పువ్వులా ఆరుకాయలు అభివృద్ధి పదములో నడిపిస్తానని గ్రామ ప్రజలకు తెలియజేస్తున్నాను నేను కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ ప్రజల అందరి ఆదరాభిమానాలను చూరగొని వారికి ఏ సమస్య రాకుండా వారికి అందుబాటులో ఉంటానని వారికి ఏ సమస్య వచ్చినా తీరుస్తానని సూరేపల్లి గ్రామ ప్రజలకు నేను విన్నవించుకుంటున్నాను ఒక కొత్త తరం యువకున్ని ఎన్నికల్లో ఎన్నుకుంటే ప్రజల్లో పనిచేసే వ్యక్తిగా నేను మీలో ఒకనిగా గుర్తుండిపోతానని ప్రజలకు అభివాదం చేస్తున్నాను ఇకనుండి అయినా సూరయ్య పల్లె గ్రామ ప్రజలు ఆలోచన చేయాలని వారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను

# నీలోజిపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**- కబ్జా కోరల్లో ఉన్న పార్కు స్థలాన్ని చట్టబద్ధంగా గెలిచి పార్కు నిర్మాణం చేపడుతా...!**

**- నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ బరిలో బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నేత : అనుముల భాస్కర్ నామినేషన్ దాఖలు**





బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ బరిలో బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా సీనియర్ నేత అనుముల భాస్కర్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక గ్రామ ప్రజలు,శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ నాయకుల సమక్షంలో కొదురుపాక ఆర్ఓ కేంద్రంలో ఆయన తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి అనుముల భాస్కర్ మాట్లాడుతూ కొదురుపాక మధ్య మానేరు జలాశయం ముంపుకు గురైన నీలోజిపల్లి గ్రామానికి ప్రభుత్వం కేటాయించిన పార్కు స్థలం కబ్జాకు గురైనట్లు పేర్కొన్నారు. ఆ స్థలాన్ని చట్టబద్ధంగా, న్యాయపరంగా పోరాడి తిరిగి గ్రామ ప్రజలకు అప్పగిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పార్కు నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తానన్నారు. అలాగే గ్రామంలోని శ్రీ మహాలక్ష్మీ దేవి, శ్రీ పోచమ్మతల్లి ఆలయాల నిర్మాణాలను పూర్తిచేసి, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలోకి తీసుకువెళ్లడంతో పాటు గ్రామ ప్రజలకు అవసరమైన మౌళిక సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో తనకు అవకాశం కల్పించాలని, తమ ఆశీస్సులతో ఆదరించి అత్యధిక మెజారిటీతో సర్పంచ్ గా గెలిపించాలని నీలోజిపల్లి గ్రామ ప్రజలకు సర్పంచ్ అభ్యర్థి అనుముల భాస్కర్ విజ్ఞప్తి చేశారు.

# "ఏటా 3 కోట్లు ఫీజు, "నీడ,జాడ" గుర్తింపు లేదు.?

- మొదలుపెట్టింది,మట్ట పెట్టింది ఎవరు.? మార్కెట్లో మాయాగాళ్ల మాయాజాలం
- 2013 లో బోయిన్ పల్లి మార్కెట్ లో రెండో విడతలో మంజూరు అయిన లైసెన్స్ లు "44"
- సర్వీస్ చార్జీలు (మేటనెన్స్) మార్కెటింగ్ డిపార్ట్మెంట్ అధికారులు ఆరు వేలు కట్టాల్సిందే
- బసవరాజు నేతృత్వంలో కోర్టు మెట్లు ఎక్కిన 44 మంది
- ఉన్నత అధికారుల సూచనల మేరకు షాపులు ఏర్పాటు చేస్తున్న సమయంలో మళ్లీ కోర్టు ఆర్డర్ తో మొదటికి వచ్చిన అంశం
- పేరు,నీడ,జాడ లేక రోడ్లపైనే వ్యాపారం,మార్కెట్ ఫీజు మాత్రం దాదాపు 3 కోట్లు చెల్లింపు
- వడ్డీలతో నడ్డి విరుగుతున్న క్రమం తప్పకుండా మార్కెట్ వ్యాపారం చేస్తున్న "44"లైసెన్స్ దారులు
- కూరగాయల వ్యాపారం రాక పెద్ద మొత్తంలో లైసెన్స్ విక్రయించి, ఇప్పుడు కూడా మా పెత్తనమే నంటూ నిత్యం నరకమే
- అన్ని తెలిసిన అధికారులు మౌనం,ఏం చేయాలో తెలియక ఆత్మహత్యలకు చెరువైతున్న అమాయకులు
- ఎవర్ని తట్టిన పదుల సంఖ్యలో ఇవే సమాధానాలు




కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) దేశంలోనే అతి పెద్ద మార్కెట్ అయిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్.అప్పటి ప్రభుత్వం పెద్దలు సికింద్రాబాద్ నడిబొడ్డున ఉన్న మోండా మార్కెట్ వల్ల పలు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని తిరుమల గిరి మండలంలో సర్వే నెంబర్ 82 పీ లో సుమారు ఇరవై ఎకరాల 23 గుంటల విస్తీర్ణంలో ఉన్న భూమిని మార్కెటింగ్ శాఖ అధికారులకు అప్పగించారు. యుద్ధప్రాతిపదికన మోండా మార్కెట్లో ఉన్న "174"మంది లైసెన్స్ దారులకు లాట్రీ ద్వారా దుకాణాలు అప్పజేప్పారు. 2001 డిసెంబర్ 20న దశల వారీగా కమీషన్ ఏజెంట్లు బోయిన్ పల్లి మార్కెట్ కి తరలిరావడం జరిగింది.ఈ నేపథ్యంలో తిరుమలగిరి, బాలానగర్, మల్కాజిగిరి, సికింద్రాబాద్ మండలాల్లో విస్తరించిన బోయిన్ పల్లి మార్కెట్.అలాగే 2013 లో అప్పటి మంత్రి ముఖేష్ కుమార్ గౌడ్ "44"లైసెన్స్ లు జారీ చేసిన విషయం అందరికి తెలిసిందే!అయితే "174"దుకాణాలకు "ఓనర్ షిప్"వెసులుబాటు కల్పించిన మార్కెటింగ్ డిపార్ట్మెంట్ అధికారులు.తర్వత కమీషన్ ఏజెంట్ల 2005 సంవత్సరంలో పూర్తి స్థాయిలో బోయిన్ పల్లి మార్కెట్ కి తరలివచ్చారు. కానీ 2013 లో జారీ చేసిన "44"లైసెన్స్ లు దారులకు ఓ మేలక పెట్టింది మార్కెటింగ్ డిపార్ట్మెంట్ అధికారులు. అది ఏంటంటే యుజర్స్ చార్జీలు (మేటనెన్స్ 6 వేలు) దానికి లబ్ధిదారులకు నచ్చక, వివక్షతో వ్యవహరిస్తున్న మార్కెటింగ్ డిపార్ట్మెంట్ అధికారులకు వ్యతిరేకంగా బసవరాజు నేతృత్వంలో కోర్టు మెట్లు ఎక్కిన 44 లైసెన్స్ దారులు.అప్పటి నుంచి బంతి కోర్టులో ఉండడంతో (ఆరు బయట) బోయిన్ పల్లి మార్కెట్ లో ఖాళీ స్థలంలో వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నారు. వీరికి షాపు పేరు,నెంబర్ ఉండవు. కేవలం "తక్ పట్టి"ఆధారంగా ఆసామిల సహాయ సహకారాలతో కూరగాయల వ్యాపారం చేస్తున్నారు. ఇలా "నీడ,జాడ,గుర్తింపు లేక, కొత్తగా కొలువుదీరుతున్న పాలకమండలి ఆలోచనలకు, ఆవేశాలకు అన్యాయం అయిపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దయలేని మనుషులకు ధన దాహం ఎక్కువై పరిషాన్ చేస్తున్నారు.

## - '44' లైసెన్స్ ల ఇతిహాసం

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో 2013 లో సొంతం చేసుకున్న 44 లైసెన్స్ లు. ఒక్కోక్కరిది ఒక్కోక్క కథ.నూటికి 70/ శాతం అమ్ముకున్న వారే! మిగతా వాళ్ళు నీడ,జాడ, గుర్తింపు లేక ఖాళీగా ఉన్న చోట కూరగాయల వ్యాపారం నిర్వహిస్తున్నారు. మిగిత డెబ్భై శాతం మంది కొనుగోలు చేయడం వల్ల సవతి తల్లి ప్రేమతో మార్కెట్ అధికారులు వివక్ష చూపుతున్నారు. అసలు నరకం లైసెన్స్ ప్రతి సంవత్సరం రెన్యూవల్ చేసేటప్పుడు చుక్కలు చూస్తారు లైసెన్స్ కొనుగోలు చేసిన వ్యక్తులు.ఇలా ఒకటి కాదు రెండు కాదు అనేక సమస్యలతో నిత్యం పోరాడుతూ దినం గడుపుతారు.మరో విషయం ఏమిటంటే ఈ "44"లైసెన్స్ దారులు ప్రతి సంవత్సరం మార్కెటింగ్ డిపార్ట్మెంట్ శాఖకు సుమారుగా మూడు కోట్ల మార్కెట్ ఫీజు చెల్లిస్తారని విశ్వసనీయ సమాచారం.

అయిన కూడా వేధింపులు తాళలేక ఆత్మహత్యలు, అవమానాలు ఎదుర్కొంటు అన్నదాత సరుకు విక్రయిస్తున్నారు.పాపం లాభాల్లో ఉన్నామన్న భ్రమలో ఉంటూ,వాస్తవ పరిస్థితిని చూస్తే పీకలు దాక అప్పుల సుడిగుండాల్లో మునిగి తేలుతున్నారు. బోయిన్ పల్లి మార్కెట్లో భయభ్రాంతులకు గురి చేస్తున్న అదృశ్య శక్తులు, భయంలో కమీషన్ ఏజెంట్లు వీరి సమస్యలకు తెర పడేది ఎప్పుడో ఆ భగవంతుడే చెప్పాలి.



- సదానంద్ ఎమ్మెల్యే ముందు ఆవేదన..

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో గత దశాబ్ద కాలంగా కూరగాయల వ్యాపారం నిర్వహిస్తున్నాం. అదిగాక కొన్నేళ్లుగా బోయిన్ పల్లి మార్కెట్లో గుమాస్తాగా విధులు నిర్వహిస్తూ, మార్కెట్లో లైసెన్స్ విక్రయిస్తున్నారని తెలుసుకుని ఊర్లో ఉన్న భూమి అమ్మి మార్కెట్లో లైసెన్స్ కొనుగోలు చేస్తే ప్రతి రోజూ నరకమే! ప్రతి సంవత్సరం రెన్యూవల్ చేసేటప్పుడు చుక్కలే. దయచేసి మా సమస్యలు ప్రామాణికంగా తీసుకుని న్యాయం చేయాలని గడిచిన నాలుగు రోజుల క్రితం ఎమ్మెల్యే శ్రీ గణేష్ కి వివరించారు "44"లైసెన్స్ దారులు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలో మార్కెటింగ్ డిపార్ట్మెంట్ అధికారులు, వ్యవసాయ మంత్రితో చర్చించి శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇవ్వడంతో అందరి జీవితాలలో త్వరలో వెలుగులు నిండుతాయాని ఆశతో వెనుదిరిగారు. చూడాల్సిందే బోయిన్ పల్లి మార్కెట్ కమీషన్ ఏజెంట్ల భవిష్యత్తు ఏవిధంగా ఉండబోతుందో.

# అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోరా

- ఒక పర్మిషన్ తో రెండు మూడు పాఠశాల నిర్వహిస్తున్న వైనం
- నెలనెల మామూళ్లు తీసుకొని మౌనంగా ఉంటున్న విద్యాశాఖ అధికారులు
- ప్రైవేట్ పాఠశాలలో ఇష్టానుసారంగా ఫీజుల దోపిడీ

విద్యాహక్కు చట్టం అమలు పరచడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలం

**(ఆర్ కె - ప్రశ్న న్యూస్ బ్యూరో)**




ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా పాఠశాల నిర్వహిస్తున్నారని స్థానికులు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన స్కూళ్లపై చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అనుమతి ఒక్క పాఠశాల కు తీసుకుని రెండు మూడు పాఠశాలలు అదే పర్మిషన్ పై ఆ ప్రాంతంలోనే అక్రమంగా నడుస్తున్నాయని వాటిపై ఫిర్యాదు చేసిన విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం వెనక లంచాలే కారణమని ఆరోపిస్తున్నారు. ప్రైవేట్ స్కూళ్లలో ఇష్టానుసారంగా ఫీజుల దోపిడీ కొనసాగుతుందని ప్రభుత్వం తెలిపిన ప్రకారం ఫీజులను ఎక్కడా తీసుకోవడం లేదని ఒక్కో పాఠశాలలో ఒక్కో విధంగా ఫీజులు ఉంటున్నాయని, ఒకటో తరగతి నుంచి ఏడవ తరగతి వరకు అనుమతులు తీసుకొని పదవ తరగతి వరకు కూడా పాఠశాల నిర్వహిస్తున్నారని అలాంటి పాఠశాలలపై ఫిర్యాదులు చేసిన పత్రికలో కథనాలు వచ్చిన విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఒకటి నుంచి ఏడవ తరగతి వరకు అనుమతులు తీసుకొని 8, 9, 10వ తరగతి ప్రశ్న పేపర్లు వేరే పాఠశాలలో తెచ్చుకొని పిల్లలతో పరీక్షలు రాపిస్తున్నారని పదవ తరగతి ఒక పాఠశాలలో చదివితే విద్యార్థులు పాసైన తర్వాత వేరే పాఠశాలలో చదివినట్టు టీసీలు ఇస్తున్నారని ఇలాంటి వాటిపై తల్లిదండ్రులకు కూడా ఎలాంటి అనుమానం రాకుండా ప్రధానోపాధ్యాయులు చాకచక్యంగా తమ అవినీతిని లోలోపల చేస్తున్న అధికారులు మాత్రం మౌనంగా ఉండడం విడ్డూరంగా మారింది.

## హైదరాబాద్ డీఈవో పరిధిలో చదువులు.. మేడ్చల్ డీఈఓ పరిధిలో సర్టిఫికెట్లు

హైదరాబాదు డీఈవో పరిధిలో ఉన్న పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో డీఈవో పరిధిలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్నారు.ఈ తతంగం అంతా అధికారులకు తెలిసి కూడా మౌనంగా ఉండడం వెనక లంచాలే కారణమని ఎంఈఓ, డిప్యూటీఈవో డీఈవోలు డ్యూటీ చేయకుండా లంచాలు తీసుకొని ఈ అక్రమ స్కూల్స్ దందాకు సహకరించడం పై స్థానికులు మండిపడుతున్నారు. తల్లిదండ్రులకు టీసీలు మెమోలు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ కాలయాపన చేస్తున్నారని, ఇలాంటి అవినీతి అక్రమాలు చాలా వరకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జరుగుతున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకుండా స్కూల్ యజమానులతో చేతులు కలిపి ఫిర్యాదులను పట్టించుకోవడంలేదని భారీ స్థాయిలో ఇలాంటి అక్రమ దందాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంటర్ కాలేజీలో పిల్లలు చేరడానికి పదవ తరగతి బోనఫైడ్, టిసి, లు కావాలంటే నేరుగా మేము కాలేజీకే పంపిస్తామని మీకు ఇబ్బంది లేదని అవసరం ఉంటే కాలేజీ యజమాన్యంతో మేము మాట్లాడతామని స్కూల్ ప్రిన్సిపల్ లు కాలేజీ వాళ్ళతో మాట్లాడుతూ తమ పిల్లని మీ కాలేజీలో చేర్పిస్తాము టీసీలు మెమోలు మీకు మేమే ఇస్తాము మా పిల్లల్ని ఏమనకండి మభ్యపెడుతూ కాలం గడుపుతూ ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా విద్యార్థులకు అనుమతి లేని పాఠశాలలో 8, 9,10, తరగతులు నడిపిస్తున్నారు, విద్యాశాఖ అధికారులకు ఈ విషయం తెలిసి కూడా అలాంటి అక్రమాలు చేసే స్కూల్ యజమాన్యాలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారు.

## అక్రమ అనుమతులకు సహకరిస్తున్న విద్యాశాఖ అధికారులు

విద్యాశాఖ అధికారుల నుండి అనుమతి తీసుకుని ప్రభుత్వం సూచించిన అనుమతుల ప్రకారం గ్రేటర్ హైదరాబాదులో చాలా పాఠశాలలు లేవని, ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని చాలా పాఠశాలలకు ఎలా అనుమతి ఇచ్చారో అర్థం కాని పరిస్థితి. పాఠశాలలు నిర్వహించే భవనాలకు కనీస మున్సిపల్ అనుమతులు లేవు ఫైర్ సేఫ్టీ అనుమతులు ఉండవు ప్లేగ్రౌండ్ అసలే ఉండదు. క్వాలిఫైడ్ టీచర్లు ఉండనే ఉండరు అయిన స్కూళ్లకు అనుమతిస్తున్న అవినీతి విద్యా శాఖ అధికారులు. ప్రభుత్వ అనుమతితో పాఠశాల అనుమతులు తీసుకున్న స్థలంలో కాకుండా వేరే స్థలములో పాఠశాలలు నిర్వహిస్తున్నారని అలాంటి వారిపై విద్యాశాఖ క్రింది స్థాయి సిబ్బంది, అధికారులు మౌనంగా ఉండడానికి గల కారణం ఏమిటంటే ప్రశ్నిస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నో మార్లు తెలిపిన ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా పాఠశాల విచ్చలవిడిగా నిర్వహిస్తున్న చర్యలు తీసుకునే దిక్కు దివానం లేదని దీనిని ఆసరాగా చేసుకుని స్కూల్ మాఫియా రాష్ట్రంలో విచ్చలవిడిగా చెలరేగిపోయి ప్రజలను నిలువునా దోచుకు తింటుంది. ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవడం లేదని పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ అధికారులు ప్రభుత్వం అనుమతులకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పాఠశాలల అనుమతులు రద్దుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## పేరెంట్స్ కమిటీల విజ్ఞాపనలను పక్కన పెట్టిన ప్రభుత్వం

ఫీజుల విషయంలో ప్రభుత్వం పేరెంట్ కమిటీని వేయాలని తెలిపిన ఈ పాఠశాలలో పేరెంట్ కమిటీ లేదని ఫీజులు ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రైవేట్ స్కూల్లో ఫీజుల దోపిడీపై విచారణ చేపట్టాలని విద్యార్థులకు విద్యా హక్కు చట్ట ప్రకారం నాణ్యమైన విద్యను అందించవలసిన ప్రైవేట్ విద్యా సంస్థ యజమాన్యం ఆదాయమే తమకు ముఖ్యమని తమ పాఠశాలలో పుస్తకాలు బెల్టులు, డ్రెస్సులు, పాఠశాలనే కొనాలని హుకుం జారీ చేస్తున్నారని బయట పొరపాటున పుస్తకాలు తీసుకుంటే ఆ పుస్తకాలు పక్కన పెడుతున్నారని పాఠశాలలకు ఉన్న పుస్తకాలతోనే చదువుకోవాలని ఇష్టానుసారంగా పుస్తకాలు డ్రెస్సులు తదితర వస్తువులపై అధిక భారం మోపుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలో పడకుండా ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనానికి రికార్డు స్థాయిలో స్పందన

- 1.80 లక్షల టోకెన్లకు 24 లక్షలకు పైగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు



తిరుపతి (ప్రశ్న న్యూస్) శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనానికి భక్తుల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఈ ఏడాది డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు పది రోజుల పాటు జరిగే దర్శనాల కోసం 24 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) జారీ చేసిన 1.80 లక్షల టోకెన్లకు గాను, ఏకంగా 24,05,237 మంది భక్తులు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకున్నారు. ఇది వైకుంఠ ద్వార దర్శనంపై భక్తులకు ఉన్న అపారమైన భక్తివిశ్వాసాలకు నిదర్శనంగా నిలుస్తోంది. అత్యంత కీలకమైన వైకుంఠ ఏకాదశి (డిసెంబర్ 30), ద్వాదశి (డిసెంబర్ 31), నూతన సంవత్సరం (జనవరి 1) రోజులకు సంబంధించిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ముగిసిందని టీటీడీ అధికారులు తెలిపారు. ఈ మూడు రోజులకు గాను 9.6 లక్షల రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. ఈ టోకెన్లను డిసెంబర్ 2న ఎలక్ట్రానిక్ డిప్ (లాటరీ) పద్ధతిలో భక్తులకు కేటాయించనున్నారు. అత్యధికంగా టీటీడీ మొబైల్ యాప్ ద్వారా 13.4 లక్షల మంది, వెబ్‌సైట్ ద్వారా 9.3 లక్షల మంది, ఏపీ ప్రభుత్వ వాట్సాప్ సేవ ద్వారా 1.5 లక్షల మంది నమోదు చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇక మిగిలిన ఏడు రోజులకు (జనవరి 2 నుంచి 8 వరకు) సంబంధించిన సర్వదర్శనం యథావిధిగా కొనసాగుతుంది. ఈ తేదీలకు గాను రోజుకు 15 వేల చొప్పున రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టోకెన్లను, వెయ్యి శ్రీవాణి ట్రస్ట్ టికెట్లను డిసెంబర్ 5న ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు. స్థానికుల కోసం జనవరి 6, 7, 8 తేదీలకు రోజుకు 5 వేల చొప్పున టోకెన్లను డిసెంబర్ 10న అందుబాటులో ఉంచుతారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ, ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ స్పష్టం చేసింది.

# ఒబేసిటీ సమస్య మందులతో పోయేది కాదు

- స్థూలకాయంపై డబ్ల్యూహెచ్ఓ తొలిసారిగా మార్గదర్శకాలు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రపంచవ్యాప్తంగా ఏటా లక్షలాది మరణాలకు కారణమవుతున్న స్థూలకాయం (ఒబేసిటీ) సమస్యపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఊబకాయం చికిత్సలో వాడుతున్న గ్లూకాగాన్-లైక్ పెప్టైడ్-1 (జీఎల్పీ-1) రకం మందులు సమర్థవంతమైనవే అయినప్పటికీ, కేవలం వాటితోనే ఈ ప్రపంచ ఆరోగ్య సంక్షోభాన్ని పరిష్కరించలేమని సోమవారం విడుదల చేసిన నివేదికలో స్పష్టం చేసింది. మందులతో పాటు జీవనశైలి మార్పులు కూడా అంతే ముఖ్యమని తేల్చిచెప్పింది. ప్రపంచవ్యాప్తంగా వంద కోట్లకు పైగా ప్రజలు ఊబకాయంతో బాధపడుతున్నారని డబ్ల్యూహెచ్ఓ పేర్కొంది. పెద్దవారిలో బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) 30 లేదా అంతకంటే ఎక్కువగా ఉండటాన్ని స్థూలకాయంగా పరిగణిస్తారు. దీని చికిత్స కోసం లిరాగ్లుటైడ్, సెమాగ్లుటైడ్, టిర్జెపటైడ్ వంటి జీఎల్పీ-1 మందుల వాడకానికి డబ్ల్యూహెచ్ఓ షరతులతో కూడిన సిఫార్సులు చేసింది. ఈ మందులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంతో పాటు బరువు తగ్గడానికి, గుండె, కిడ్నీ సమస్యల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడతాయి. అయితే, ఈ మందులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ విపరీతంగా పెరగడంతో నకిలీ, నాణ్యతలేని ఉత్పత్తులు మార్కెట్లోకి వస్తున్నాయని డబ్ల్యూహెచ్ఓ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో రోగుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ మార్గదర్శకాలను విడుదల చేసింది. "స్థూలకాయం ఒక దీర్ఘకాలిక వ్యాధి. దీనికి సమగ్రమైన చికిత్స అవసరం. కేవలం మందులతోనే ఈ సమస్యను అధిగమించలేం. అయితే, లక్షలాది మందికి చికిత్సలో జీఎల్పీ-1 మందులు ఒక ముఖ్యమైన సాధనంగా ఉపయోగపడతాయి" అని డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ తెలిపారు. ఈ మందులు వాడే వ్యక్తులు తప్పనిసరిగా ఆరోగ్యకరమైన ఆహార నియమాలు, క్రమం తప్పని వ్యాయామం వంటి జీవనశైలి మార్పులను అనుసరించాలని, ఆరోగ్య నిపుణుల పర్యవేక్షణలో ఉండాలని గైడ్‌లైన్స్‌లో స్పష్టం చేశారు. స్థూలకాయం వల్ల గుండె జబ్బులు, టైప్-2 డయాబెటిస్, కొన్ని రకాల క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉందని నివేదిక హెచ్చరించింది. ఈ సమస్యకు పరిష్కార మార్గాలు కనుగొనకపోతే 2030 నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఏటా 3 ట్రిలియన్ డాలర్ల భారం పడుతుందని అంచనా వేసింది.

# పోర్టులపై జగన్ కీలక వ్యాఖ్యలు



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో పోర్టుల అభివృద్ధిపై వైసీపీ అధినేత జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. "మన రాష్ట్రానికి ఉన్న పొడవైన తీరప్రాంతం కేవలం భౌగోళిక సరిహద్దు మాత్రమే కాదు. పోర్టుల ద్వారా జరిగే అభివృద్ధి, దాని ద్వారా జరిగే ఆర్థిక వృద్ధికి ఇంజిన్ లాంటిది" అని ఆయన ట్వీట్ చేశారు. సాక్షి టీవీలో వచ్చిన "పోర్టులతో ఏపీ గతిని, స్థితిని మార్చిన జగనన్న" అనే డాక్యుమెంటరీని షేర్ చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588